## విషయసూచిక


| | | |
|---|---|---|
| జీవనమంతయు... | ఛీఫ్ ఎడిటర్ | 3 |
| దివ్య బ్రాహ్మణుడు.... | గుండాబత్తిని | 4 |
| మరుగైన ఇశ్రాయేలు.... | హన్నాకృప డెస్క్ | 6 |
| లోకం తీరు | కె.ఇమ్మానియేల్ రాజేంద్ర | 8 |
| యేసుప్రభువు అల్లాతో సమానుడు | గుండాబత్తిని | 10 |
| ఫాదర్ హయ్యర్ | ప్రొ॥టి.యస్.వి.ప్రసాదరావు, గుంటూరు | 12 |
| ఫిబ్రవరి నెల ప్రశ్నలు | శ్రీ పంతగాని గ్రేషియస్, ఏలూరు | 15 |
| విశ్వాసంలో .... | కొడవటికంటి | 16 |
| ప్రభువు చేసిన ఆశ్చర్యకార్యాలు | శ్రీమతి రత్నకుమారి హానోకు,ఇబ్రహీంపట్నం | 18 |
| ఇశ్రాయేలు దేవుడు | సాక్ష్యం | 20 |
| దైవ - కృప | సి.హెచ్.కనికరమ్మ, కోలవెన్ను | 21 |
| కీ॥శే॥వై.యస్.చిన్నకొండా రెడ్డి | శ్రీ.వై.యస్.ప్రకాశ్ రెడ్డి, పులివెందుల | 22 |
| సాక్ష్యము | శారా అబ్రహాము, కాకినాడ | 24 |
| గొల్లపల్లి నతానియేలు | ఎన్.యమ్.సుందరమణి గిడియన్ | 26 |
| యేసు కథ | కొడవటికంటి | 28 |
| నడచి వచ్చింది క్రిస్మసమ్మ | సహజకవి, డా॥ఎన్.జయకుమార్‌రావు | 29 |
| న్యూస్ | హన్నాకృప డెస్క్ | 30 |



**కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర**

చీఫ్ ఎడిటర్, హన్నాకృప

పోస్ట్‌బాక్స్ - 51, డోర్ నెం.54-1-23(ఎ)

కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు-523 001

**9866716506**


**సంవత్సర కానుక : రూ. 200/-**

**ప్రియపాఠకులారా మీరు పంపే కానుక 500/- మించినప్పుడే ఆన్‌లైన్‌లో వేయండి.**


# HANNA KRUPA®

**Christian Devotional Monthly Magazine**

**సంపుటి : 10** **సంచిక : 8**


THE NATIONAL CHURCH OF INDIA 1958

ప్రభువగు యెహోవాయే నాకు బలము

ఆన్‌లైన్ అకౌంట్ నెం. : **10957294362**

బ్రాంచి నెం. : 0890 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అకౌంట్ హోల్డర్ : కె. సామ్యేల్ రాజేంద్ర, కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు సెల్ : 9866716506

# జీవనమంతయు...



ఈ సృష్టిని సమస్తాన్ని దేవుడు మానవుని కొరకు చేశాడు. అతను ఈ సృష్టిని ఏలాలి. అందుకు అతనికి ఎటువంటి ఆయుధాలు అవసరంలేదు. పంటలు పండ టానికి వర్షము కూడా అవసరం లేదు.

పండు తిని దేవునికి దూరమయేటంతవరకు ఎన్ని వేలా? లేక వందలా? ఎంత కాలము, ఎన్ని సంవత్సరాలు గతించాయో! ఎన్ని వేలకోట్ల జనులు జీవిస్తున్నారో అందరు మరణించకుండానే ఉన్నారు.

ఇప్పుడు మరణం వచ్చింది. మొదట్లో అవసరం వస్త్రాలు – అవి సంపాదించుకోవడానికి జంతువును చంపి చర్మము తీసుకున్నారు.

పక్షులవలె కొట్లు, గరిశెలు లేకుండానే జీవించారు. ఏరోజుకు ఆరోజు – అనుదినాహారము. అప్పుడు దేవుడు ఆదాముతో – నీవు, నీ భార్య మాట విని తినవద్దని నేను నీ కాజ్ఞాపించిన వృక్షఫలములు తింటివి గనుక నీ నిమిత్తము నేల శపించబడియున్నది. ప్రయాసముతోనే నీ బ్రతుకు దినములన్నియు దాని పంట తిందువు అనిన మాట నెర వేరాలి. కాని ప్రయాస లేకుండా తినాలి. ఇతరులు ప్రయాసతో నేను కూర్చుని, పండుకొని తినాలి అనుకున్న వాడు రోగాలకు గురయ్యాడు.

డబ్బు ద్వారా రోగాలు బాగు చేసుకోవాలి. డబ్బు సంపాదించాలి. ఎంత – ముందు వందలలో, తర్వాత వేలలో, లక్షలలో, కోట్లలో మళ్ళీ వందలకోట్ల, వేలకోట్లు, లక్షల కోట్లు ఇవి సంపాదించటానికి తలలో నరాలు చిట్లి చావటానికి.

జీవనమంటే యేసుతో జీవించేది. అది కావాలంటే నీ జీవనమంతా ఆయనకివ్వాలి. అది జీవితం. అది మరచి పోయి అలా బాధల జీవితాన్ని అనుభవిస్తూ ఉన్నాము.

ఇప్పుడు ఈ క్షణంలో ఏ విధమైన కారణము వలననైనను, చివరికి యాక్సిడెంటు వలన అయినను హాస్పిటల్‌లో ఉన్నవారు, అలజడి జీవితంలో ఉన్నవారే. వారి జీవితాలకు వారే కర్తలనుకొని దేవుని పూర్తి కాపుదల విషయం మరచిపోయినవారే.

సేవకులు కూడా – సేవ విషయం మరచిపోయిన సంస్థలు, పేరు ప్రతిష్టల కోసం పోటీపడి వారి తలలోని నరాలు చిట్లేంత ఆలోచనలలో ఉండి హాస్పిటల్ పాలవు తున్నారు. హాస్పిటల్ పాలవకపోయినా ఇంట్లో మాత్రలు మింగుతున్నారు.

యెరూషలేము దేవాలయ ప్రాంగణములో స్త్రీల విభాగము వద్ద కానుకల పెట్టె ఉన్నది. దాని ప్రక్కన పరదేశుల కొరకు, అన్యజనాంగముల కొరకైన స్థలము కేటాయించబడినది. అక్కడ యేసుప్రభువు తన శిష్యులతో ఉన్నాడు.

ధనవంతులైన వారు అక్కడ వరుసలో వస్తున్నారు. ఒక్కొక్కరు వచ్చి ఆ "హుండీ"లో నాణాలు పోస్తున్నారు. జనం నాణాలను చూస్తున్నారు. ప్రభువు వారి యొక్క హృదయాన్ని మాత్రం చూస్తున్నాడు. చందావేసే ప్రతివాని ఆస్థిపాస్తులు ఎంతో ప్రభువుకు తెలుసు.

వారి హృదయల్లో ఆ క్షణంలో ఉన్న ఆలోచనలు ప్రభువుకు తెలుసు.

ఇతరులకు మనం ఇచ్చేది వారిమీద జాలి వలన అవవచ్చు – వారిమీద మనకున్న ప్రేమ అనవచ్చును, లేక వారికిస్తే, అందువలన మనకు వచ్చే లాభం ఆశించి ఇవ్వవచ్చును. మొదటిది – మూడవది ముందు ఆలోచించి, లెక్కలు వేసి ఇచ్చేది.

ప్రేమతో ఇచ్చేది హృదయంలో నుండి వచ్చే భావనకు రూపం. ఇందులో స్వార్థం ఏ మాత్రం ఉండదు. నాకు తెలిసిన చాలమంది దేవుని ప్రేమించే వారు దశమ భాగము ఎన్నడు ఇవ్వరు. పాతిక భాగమో, యాభై భాగమో సంతోషంగా దేవునికి ఇచ్చి, అయ్యో! నేనింకా ఇవ్వలేక పోయానే అని బాధపడుతారు.

దేవునికి మనమిచ్చే దానికి ఆయన లెక్కకట్టి మరీ మనకు ఇస్తాడు. యేసుప్రభువు చెప్పింది 'ఇహలోకములో నూరంతలుగా' అని అన్నాడు.

# దివ్య బ్రాహ్మణుడు - ప్రభువైన యేసుక్రీస్తు!

గుండాబత్తిని

**ఈ క్రింది వాక్యమును చదవండి :**

తండ్రి తన చేతికి సమస్తము అప్పగించెననియు, తాను దేవుని యొద్దనుండి బయలుదేరివచ్చెననియు, దేవుని యొద్దకు వెళ్ళవలసియున్నదనియు యేసు ఎరిగి, భోజన పంక్తిలోనుండి లేచి తన పైవస్త్రము అవతల పెట్టివేసి, ఒక తువాలు తీసుకొని నడుమునకు కట్టుకొనెను. అంతట పళ్లెములో నీళ్ళు పోసి శిష్యుల పాదములు కడుగుటకును, తాను కట్టుకొనియున్న తువాలుతో తడుచుటకును మొదలు పెట్టెను. ఇట్లు చేయుచు ఆయన సీమోను పేతురునొద్దకు వచ్చినప్పుడు, అతడు – ప్రభువా! నీవు నా పాదములు కడుగుదువా? అని ఆయనతో అనెను.

**యోహాను 13:3-6**

యేసుప్రభువు శాంత స్వభావమునకు నిదర్శనము. ఆయనను అరెస్టు చేయుటకు సైనికులు వచ్చారు. వారిలో ఒకని చెవిని పేతురు నరికి వేస్తాడు. ఆ సందర్భములో యేసుస్వామి మాటలాడిన మాటలు – ఆయన శాంత స్వభావమునకు ఒక గొప్ప నిదర్శనము.

ఆయన ఇంకను మాటలాడుచుండగా పండ్రెండు మందిలో ఒకడగు యూదా వచ్చెను. వానితో కూడ బహు జనసమూహము, కత్తులు, గుదియలు పట్టుకొని ప్రధాన యాజకుల యొద్దనుండియు, ప్రజల యొద్దనుండియు వచ్చెను. ఆయనను అప్పగించువాడు – నేనెవరిని ముద్దు పెట్టుకొందునో ఆయనే యేసు. ఆయనను పట్టుకొనుడని వారికి గురుతు చెప్పి వెంటనే యేసునొద్దకు వచ్చి, బోధకుడా! నీకు శుభమని చెప్పి ఆయనను ముద్దుపెట్టుకొనెను. యేసు, చెలికాడా! నీవు చేయవచ్చినది చేయుమని అతనితో చెప్పగా, వారు దగ్గరకు వచ్చి ఆయన మీద పడి ఆయనను పట్టు కొనిరి. ఇదిగో యేసుతో కూడ ఉన్నవారిలో ఒకడు చెయ్యి చాచి, కత్తి దూసి ప్రధాన యాజకుని దాసుని కొట్టి, వాని చెవి తెగనరికెను. యేసు – నీ కత్తి వరలో పెట్టుము; కత్తి పట్టుకొనువారందరు కత్తిచేతనే నశింతురు. ఈ సమయమున నేను తండ్రిని వేడుకొనలేననియు, వేడుకొనిన యెడల ఆయన పండ్రెండు సేనావ్యూహములకంటే ఎక్కువమంది దూతలను పంపడనియు నీవనుకొనుచున్నావా?

**మత్తయి 26:47-53**

అంతలో వారిలో ఒకడు ప్రధాన యాజకుని దాసుని కొట్టి, వాని కుడి చెవి తెగనరికెను. అయితే యేసు – ఈ మట్టుకు తాళుడని చెప్పి వాని చెవి ముట్టి బాగుచేసెను.

**లూకా 22:50,51**

తనను శత్రువులకు అప్పగించిన కృతజ్ఞతలేని శిష్యుని, స్నేహితుడా! అని యేసు స్వామి సంబోధించారు.

దీనత్వము, సాత్వికము, ప్రేమ, జాలి, కరుణ మొదలగు సద్గుణములు కలిగి యుండుటలో యేసు ప్రభువు అద్వితీయుడు.

**సకల సంకల్పములకు ఆధారుడు :**

**సమస్త భూతములకు అంతర్యామి :**

**ఆకాశమువలె బాహ్యాభ్యంతరములలో వ్యాపించి యున్న వాడు :**

పై మూడు లక్షణాలు – ఆయన సృష్టికర్త అనియు, అంతటా వ్యాపించియున్న వాడనియు తెలియనగును.

దేవుడు అనాదిలో ఒక దివ్యాంశ సంభూతుని కలుగజేసి, ఆయన చేత – ఈ సృష్టినంత కలుగజేశారని చెప్పాను గదా! ఆయనే ఈ యేసు ప్రభువు. ఆయన ద్వారానే సృష్టి చేయబడినది.

## యేసు ప్రభువు సృష్టికర్త

దేవుడు యేసు ప్రభువును కలుగజేసిన తర్వాత, మిగిలిన సృష్టినంతటిని యేసు ప్రభువు చేత చేయించారు.

ఆదియందు వాక్యముండెను, వాక్యము దేవుని యొద్ద ఉండెను, వాక్యము దేవుడైయుండెను. ఆయన ఆదియందు దేవునియొద్ద ఉండెను. సమస్తమును ఆయన మూలముగా కలిగెను, కలిగియున్నదేదియు ఆయన లేకుండా కలుగలేదు. **యోహాను 1:1-3**

ఆయన అదృశ్యదేవుని స్వరూపియై, సర్వసృష్టికి ఆదిసంభూతుడై యున్నాడు. ఏలయనగా – ఆకాశమందున్నవియు, భూమియందున్నవియు, దృశ్యమైనవిగాని, అదృశ్యమైనవిగాని, అవి సింహాసనములైనను, ప్రభుత్వములైనను, ప్రధానులైనను, అధికారములైనను, సర్వమును ఆయనయందు సృజింపబడెను. సర్వమును ఆయన ద్వారాను, ఆయననుబట్టియు సృజింపబడెను. అన్నిటికంటే సంఘము అను శరీరమునకు ఆయనే శిరస్సు; ఆయనకు అన్నిటిలో ప్రాముఖ్యము కలుగునిమిత్తము, ఆయన ఆదియై యుండి మృతులలో నుండి లేచుటలో ఆది సంభూతుడాయెను. ఆయనయందు సర్వసంపూర్ణత నివసింపవలెననియు, ఆయన సిలువ రక్తముచేత, సంధిచేసి, ఆయన ద్వారా సమస్తమును, అవి ఆయన ద్వారా తనతో సమాధానపరచు కొనవలెననియు తండ్రి అభీష్టమాయెను.

**కొలస్సి 1:15-19**

ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను. ఆయన ఆ కుమారుని సమస్తమునకు వారసునిగా నియమించెను. ఆయన ద్వారా ప్రపంచములను నిర్మించెను.

**హెబ్రీ 1:2**

సకల సంకల్పములకు ఆధారభూతుడనగా – దేవుడు ఏది చేయతలపెట్టిననూ – మరొకరితో తన సంకల్పమును గూర్చి ముచ్చటించేవారు. ఈ వాక్యాలను చూడండి:

దేవుడు – మన స్వరూపమందు మన పోలిక చొప్పున నరులను చేయుదము. వారు సముద్రపు చేపలను, ఆకాశపక్షులను, పశువులను, సమస్త భూమిని, భూమి మీద ప్రాకు ప్రతి జంతువును ఏలుదురు గాకనియు పలికెను.

**ఆదికాండము 1:26**

అప్పుడు దేవుడైన యెహోవా – ఇదిగో మంచి చెడ్డలను ఎరుగునట్లు, ఆదాము మనలో ఒకని వంటి వాడాయెను... **ఆదికాండము 3:22**

యెహోవా – నరుల కుమారులు కట్టిన పట్టణమును, గోపురమును చూడ దిగివచ్చెను. అప్పుడు – యెహోవా, ఇదిగో! జనము ఒక్కటే, వారికందరికి భాష ఒక్కటే; వారు ఈ పని ఆరంభించియున్నారు. ఇకమీదట వారు చేయదలచు ఏ పనియైనను చేయకుండ వారికి ఆటంక మేమియు నుండదు. గనుక మనము దిగిపోయి వారిలో ఒకని మాట ఒకనికి తెలియకుండ, అక్కడ వారి భాషను తారుమారు చేయుదము రండని అనుకొనెను.

**ఆదికాండము 11:5-7**

దేవుడు – యేసు ప్రభువు చేత సృష్టి చేయించాడని తెలుసుకున్నాము కదా! ఇక్కడ – దేవుడు తన సంకల్పమును తెలియజేస్తుంది కూడ యేసుతోనే అని గ్రహించుకోవచ్చు.

**ఆకాశము వలె బాహ్యాభ్యంతరములలో వ్యాపించియున్న వాడు:**

పై మాటకు – ఆయన సర్వాంతర్యామి అనియు, ఒక చోట ఉన్నను – అన్నిచోట్ల విషయాలను ఎరిగినవాడని భావము. ఈ యోగ్యతను కూడ మనము యేసు ప్రభువులో చూడగలము.

ఒకసారి యేసుప్రభువు నతనయేలుతో చేసిన సంభాషణ చూడండి :

యేసు – నతనయేలు తనయొద్దకు వచ్చుటచూచి – ఇదిగో! ఇతడు నిజముగా ఇశ్రాయేలీయుడు, ఇతనియందు ఏ కపటమును లేదని అతనిగూర్చి చెప్పెను. నన్ను నీవు ఏలాగు ఎరుగుదువని నతనయేలు ఆయనను అడుగగా, యేసు – ఫిలిప్పు నిన్ను పిలువకమునుపే, నీవు ఆ అంజూరపు చెట్టుక్రింద ఉన్నప్పుడే నిన్ను చూచితినని అతనితో చెప్పెను. నతనయేలు – బోధకుడా, నీవు దేవుని కుమారుడవు, ఇశ్రాయేలు రాజువు అని ఆయనకు ఉత్తరమిచ్చెను. అందుకు యేసు – ఆ అంజూరపు చెట్టుక్రింద నిన్ను చూచితినని నేను చెప్పినందువలన నీవు నమ్ముచున్నావా? వీటి కంటే గొప్ప కార్యములు చూతువని అతనితో చెప్పెను.

**యోహాను 1:47-50**

**(సశేషం)**

1

# మరుగైన ఇశ్రాయేలు పది గోత్రాలు

ఫిలిష్తీయులతో పోరు సంసోనుతో ప్రారంభమై దావీదుతో ముగిసింది.

ఇశ్రాయేలు రాజ్యానికి గొల్డెన్ పీరియడ్ ఏర్పాటు చేసిన దావీదు దేవునికి ఆలయము కట్టటానికి కావలసిన స్థలము, రాళ్ళు, బంగారం, వెండి, ఇనుము అన్ని సంపాదించి ఇచ్చాడు.

సొలోమోను కేవలం సూపర్ విజన్ మాత్రమే. సొలోమోనుకు సంవత్సరానికి ఇరవైఒక్క టన్నుల బంగారం అదాయం. ఐనా అతని వెయ్యిమంది భార్యలకు సగం సంపాదన ఖర్చు. ఇశ్రాయేలు రాజ్యంలోని, గలిలయ ప్రాంతములోని ఇరవై పట్టణాలు హీరాము రాజునకు బాకీ క్రింద ఇచ్చాడు.

సొలోమోను పరిపాలనలోనే ఇశ్రాయేలు జనాంగము రెండుగా చీలిపోవటానికి అంకురార్పణ జరిగింది. సొలోమోను రాజు చనిపోగానే దక్షణ పాలస్తీనా యూదా, బెన్యామీను గోత్రాలకు మిగిలినది పది గోత్రాలుగా విడిపోయాయి.

అలా విడిపోయిన పది గోత్రాలు 208 సం॥రాలు తగాదాలు, హత్యలతో బలహీనపడి 721లో అష్యూరు రాజుకు లోబడిపోయి అష్యూరులోనికి బందీలుగా వెళ్ళారు. అష్యూరీయులు కూడా ఇశ్రాయేలీయులలో యాజకులను మంచి జ్ఞానము గలవారిని, నైపుణ్యమున్నవారిని చెరగా తీసుకొనిపోయి చచ్చు సరుకంతా ఇక్కడే వదలి వెళ్ళారు. దేశంలో జన సంచారం తగ్గినందున నాటి చిక్కని అడవిలో నుండి సింహాలు ఊరిలోనికి వచ్చాయి. అందుకని అష్యూరు నుండి అష్యూరీయులలో కొంత జనాంగమును ఇక్కడికి చేర్చారు. అష్యూరీయులకు, ఇశ్రాయేలీయులకు కలసి పుట్టిన జనాంగమే – సమరయులు.

చెరగా కొనిపోబడిన ఇశ్రాయేలీయుల పది గోత్రాల విషయం మరలా బైబిల్ గ్రంధంలో చెప్పబడలేదు. ఆ పది గోత్రాలవారు చెరగా కొనిపోబడిన జనాంగములలో మిలితమైపోయారని కొందరంటారు. అయితే ఎక్కువ మంది, వారి గోత్రాలను, జాతులను జాగ్రత్తగా కాపాడుకుంటూ ఉన్నారని చెబుతారు.

క్రీ.శ.586 తరువాత నెబుకద్నెజరు యెరూషలేము మీదికి మూడుసార్లు దండెత్తి వచ్చి యూదా, బెన్యామీను గోత్రాలలో ఉన్నత శరీరులను, జ్ఞానులను, యాజకులను బబులోనుకు చెరగా తీసుకొనిపోయినప్పుడు అష్యూరులో ఉన్న పది గోత్రికులలో ఎక్కువమంది బబులోనుకు పారిపోయి అక్కడ ఉన్న యూదులతో కలసిపోయి కోరేషు రాజు హయాములో విడుదల పొంది, యూదా వారితో కలసి యెరూషలేమునకు వచ్చారని కొందరు చెబుతారు.

అయితే ప్రవక్తలు మాత్రం చెరపట్టబడిన ఇశ్రాయేలీయులు, వారి గోత్రాలు ఇంకా అలానే నిలిచి ఉన్నాయని చెప్పారు. వారు తిరిగి వస్తారనియు, "ఆ దినమున పెద్ద బూర ఊదబడును. అష్యూరు దేశంలో నశింపసిద్ధమైన వారును, ఐగుప్తు దేశంలో వెలివేయబడినవారును వచ్చెదరు. యెరూషలేములో ఉన్న పరిశుద్ధ పర్వతాన యెహోవాకు నమస్కారం చేయుదురు." **యెషయా 27:13**

యిర్మీయా క్రీ.శ. ఆరవ శతాబ్దంలో, అష్యూరు చెర తర్వాత రెండువందల సంవత్సరముల తర్వాత ఇశ్రాయేలు జనాంగము ఏకమవుతారని చెప్పాడు. "నీవు వెళ్ళి ఉత్తర దిక్కున (పది గోత్రములకు) ఈ మాటలు ప్రకటించుము. ద్రోహియగు ఇశ్రాయేలూ తిరిగి రమ్ము. ఇదే యెహోవా వాక్కు – మీ మీద నా కోపము పడనియ్యను. నేను కృపగలవాడను కనుక నేను ఎల్లప్పుడు కోపగించని వాడను." **యిర్మీయా 3:12**

యెహెజ్కేలు – వారికి ఇలాగు చెప్పుము. ప్రభువైన యెహోవా సెలవిచ్చినదేమనగా – ఏయే అన్యజనులలో ఇశ్రాయేలీయులు చెదరిపోయిరో ఆయా అన్యజనులలో నుండి వారిని రక్షించి, వారు ఎచ్చటెచ్చట ఉన్నారో అచ్చట నుండి వారిని సమకూర్చి వారి స్వదేశములోనికి వారే

తోడుకొని వచ్చి, వారికమీదట ఎన్నటికిని రెండు జనములుగాను, రెండు రాజ్యాలుగాను ఉండకుండునట్లు ఆ దేశంలో ఇశ్రాయేలీయుల పర్వతాల మీద వారిని ఏక జనముగా చేసి, వారందరికి ఒక రాజునే నియమించెదను.

**యెహెజ్కేలు 37:21-22**

దేవుని ప్రవచనాలను మనం ఉన్నదున్నట్లుగానే తీసుకోవాలి. దానిలో మన జ్ఞానాన్ని ఉపయోగించకూడదు. కాబట్టి ఇప్పుడు మరుగైయున్న ఇశ్రాయేలు పది గోత్రములు మాయమైపోవు గాని దేవుని సమయం వచ్చే వరకు వారు మరో పేరుతోనైనా వారి జాతులు పోకుండా ఉంటారని పై ప్రవచనాలను బట్టి నమ్మాలి.

ఈ పది గోత్రములు ఎక్కడో ఒక చోట ఉన్నాయి. మెస్సయ్య వచ్చేనాటికి వారు స్వదేశమునకు తిరిగి వస్తారని, యూదుల "తలమిడ్" చెబుతున్నది. సంప్రదాయముగా వారు చెప్పేదేమంటే ఈ పది గోత్రములు కలసి మూడు గుంపులుగా తయారై, రెండు గుంపులు "సాంబాషక్" నదికి ఇరువైపులా నివశిస్తారని, మూడవ గుంపు "అంతియొకయ" లో నివసిస్తారని చెబుతారు. అయితే "సాంబాషక్" నది ఎక్కడున్నదో మనకు తెలియదు. వేరు వేరు వ్యాఖ్యాతలు వేరు వేరుగా వ్రాశారు. అది అసలు "మిద్య" అని కొందరు అన్నారు.

జోసఫస్ అనే యూదా చరిత్రకారుడు "సాంబాట్యా" నది ఆరు రోజులు ఉధృతంగా ప్రవహించి, ఏడవ రోజున ఎండిపోతుంది అని వ్రాశాడు. దీనికి ఆధారముగా "ప్లినే" అనే వేదాంతి మొదటి శతాబ్దిలో జీవించినవాడు. ఈ నది ప్రతి ఏడవ రోజు ప్రవా హాన్ని నిలిపేస్తుంది అని వ్రాశాడు. అందుకని దీనిని "సబ్బాతు" నది అని పిలిచారు.

మెసపటెమియలో ప్రవహించే "గొజాను" నది ఇదేనని పన్నెండవ శాతాబ్ద చరిత్రకారుడు "నహమిడియ" చెప్పాడు. ఎఫ్రాటీసు నది ఇదే అని బైబిలు వేదాంతము చెప్పారు.

చరిత్రకారులందరు ఈ పది గోత్రములను గూర్చి ఆరా తీస్తూనే ఉన్నారు. క్రీ.శ. 9వ శతాబ్దంలో "ఎల్దాద్ బెన్" డాను అనే అతను – తూర్పు ఆఫ్రికా దేశంలోని ఒక "స్వతంత్ర యూదా" దేశం నుండి వచ్చానని అమెరికాలో సంచలనం చేసాడు. తాను దాను గోత్రీకుడనని చెప్పుకున్నాడు. నఫ్తాలీవారు, ఆష్యూరు, బబూలూను రూబేను గోత్రీకులు పారాను కొండలలో నివశిస్తున్నారని ఎఫ్రాయీము మనష్షే గోత్రికులు దక్షిణ అరేబీయాలో నివశిస్తున్నారు. సిమియోను గోత్రీకులు మనష్షి అర్ధ గోత్రీకులు రష్యా దక్షిణ దేశములో ఉన్న "కాజారు" ఒక స్వతంత్ర రాజ్యంగా జీవిస్తున్నారు.

లేవీ గోత్రికులు మోషే పిల్లలు (బెన్ మోషే) అని పిలవబడుతూ "కుష్" నదికి అవతల తీరంలో నివశిస్తున్నారు. ఆ ప్రాంతమంతా "శామ్ బాట్యాన్" నదిచే చుట్టబడియున్నది.

ఎల్డల్ కథనం ప్రకారం "పది గోత్రాల" వారు ఇదియోపియాలో నివశిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ కథనం యూదులందరు ఒప్పుకొనినందున క్రైస్తవ సమాజములో తరువాత సంవత్సరాలలో ఈ కథనం మరుగున పడి పోయింది. పదహారవ శతాబ్దిలో "మోషె పిల్లల" మని చెప్పుకొనేవారు. అరేబియాలో నివశిస్తున్నారని వారి రాజైన జోసఫస్ తమ్ముడనని చెప్పుకొనే డేవిడ్ రూబేన్ అమెరికాకి వచ్చాడు.

విచిత్రమైన అతని వస్త్రధారణ, మెస్సయ్య రాకను గురించిన అతని మాటలు అతను ఎక్కడికి వెళ్ళినా అలజడి కలిగించేవి. ఏడవ పోపు క్లెమెంటుతో మాట్లాడుతూ తను ఉత్తర ఆఫ్రికాలోని శ్యార్‌కు బ్యాటన్ నది దగ్గర నివశించే రూబేను తెగకు చెందిన వాడనని చెప్పాడు. పోర్చుగీసు కెప్టెన్ వద్దనుండి ధృవీకరణ పత్రాలు తెచ్చానని చెప్పాడు. టర్కీ వారితో జరగబోయే యూదుల యుద్ధమునకు కావలసిన మందుగుండు, ఆయుధాలను ఇవ్వవలసినదని కోరాడు. అదేవిధముగా యూరప్‌తోను, మధ్యదరా సముద్ర దేశాలతోను చెప్పాడు. తర్వాత అతను ప్రజలను తిరుగుబాటు వైపు త్రిప్పుతున్నాడని స్పెయిన్ వారి వలన ఆరోపించబడి తరువాత మళ్ళీ కనిపించలేదు.

**(సశేషం)**

# లోకంతీరు

-చంటి

ఒక మనిషి ఈ భూమ్మీద బ్రతికే కాలం దేవుడు నిర్ణయించిన ప్రకారం 70 లేదా 90 లోపు మాత్రమే. ప్రతి మనిషీ తన జీవితకాలం మొత్తంలో ఎన్నో స్టేజీలు దాటుకుంటూ వెళ్ళాలి. బాల్యం, యవ్వనం, కౌమార్యం, వృద్దాప్యం. ఇలా ప్రతి మనిషి ఈ స్టేజీలన్నీ దాటుకుంటూ వెళ్ళాల్సిందే. ఏ స్టేజీ నుండి మనం దేవునితో జీవిస్తామో అక్కడ నుండి మన జీవితం నల్లేరు మీద నడకలా సాగిపోతుంది. ఎలాంటి బాదరబందీ లేని జీవితం దేవుని వలన మాత్రమే వస్తుంది. మొదటగా మనం మన జీవితాల్లో దేవునికి ఎంత ప్రాధాన్యత ఇస్తున్నామో దాని ప్రకారమే మన జీవితం సాగిపోతుంది. అంటే చాలామంది దేవునికి తమ జీవితాల్లో ఇచ్చే చోటు చాలా తక్కువ. అంటే రోజులో కాసేపు బైబిలు చదవటం, ప్రార్ధన చేసుకోవటం, ఆదివారం చర్చికి వెళ్ళడం, దశమ భాగం ఇవ్వడం, ఏదైనా మేలు జరిగినప్పుడు కృతజ్ఞతా కూటం పెట్టుకోవడం, ఏదైనా కష్టం వస్తే ఉపవాస ప్రార్ధనలు చేయటం వరకు మాత్రమే పరిమితం చేస్తారు. తమ జీవితంలో దేవునికి పూర్తి అధికారం ఇవ్వరు. అంటే ప్రతి చిన్న విషయానికి దేవునికి అధికారం ఇవ్వరు. దేవుడు వాళ్ళ జీవితంలో ఒక భాగంగా పరిగణించరు. దివా రాత్రములు ధ్యానించేటంత ప్రాధాన్యత దేవునికి ఇవ్వరు. అలాంటప్పుడు వాళ్ళ జీవితాల్లో జరిగే మేళ్ళు కూడా పరిమితంగానే ఉంటాయి. మనిషి పూర్తిగా దేవుని మీద ఆధారపడి, వాళ్ళ జీవితాల్లో దేవుని చిత్తానికి చోటు ఇవ్వాలని దేవుడు కోరుకుంటాడు. మనిషి కోరితే వాళ్ళ పూర్తి జీవితాన్ని దేవుడే నడిపించాలకుంటాడు. ఇశ్రాయేలీయులు దేవున్ని కాకుండా వాళ్ళ ముందర పోవడానికి ఒక రాజుని కోరుకున్నప్పుడు దేవుడు పక్కకి తప్పుకున్నాడు. అంటే ఒక మనిషి తన జీవితాన్ని ఎలాగైనా మలుచుకొనే పూర్తి అధికారం దేవుడు మనిషికి ఇచ్చాడు.

దేవా, నా జీవితాన్ని నువ్వే నడిపించయ్యా అని అడిగితే దేవుడు తప్పకుండా నడిపిస్తాడు.

మరి దేవునికి ఎలాంటి ప్రత్యామ్నాయం లేకుండా వుంటే ప్రతి ఒక్కరూ తప్పని సరిగా ఇష్టమున్నా లేకున్నా దేవున్ని ఆశ్రయించాల్సిందే కదా!

అందుకే దేవుడు డబ్బుని తనకు ప్రత్యామ్నాయంగా సృష్టించుకున్నాడు.

డబ్బు అంటే ఏంటి? మనం ఇప్పుడు ఉపయోగిస్తున్న ఈ కరెన్సీ, నాణేలు, వెండి, బంగారం కాదు. డబ్బు అంటే మనిషి ఆధారపడటానికి ఒక ఆసరా. కాబట్టి ప్రతి మనిషి ఈలోకంలో బ్రతకటానికి ఆసరాగా దేవున్ని కాని, డబ్బుని కాని ఎన్నుకోవాల్సిందే. ఈ లోకంలో మనిషి డబ్బు లేనిదే జీవించలేడు అన్న భావం ప్రతిఒక్కరిలో బలంగా నాటుకు పోయింది. డబ్బు సంపాదనే ఏకైక లక్ష్యం, అదే జీవిత పరమావధి అనే వాదం ప్రతిఒక్కరిలో ప్రస్ఫుటంగా కనిపిస్తుంది. డబ్బే మనిషిని నడిపించే ఏకైక సాధనం అని గట్టిగా నమ్ముతారు. డబ్బుకోసం ఏమైనా చేయడానికి సిద్ధపడతారు. ఇంకా సిగ్గుపడాల్సిన విషయం ఏమిటంటే దేవుని సేవకులు, అంటే దేవుని పని చేసేవారు సైతం దేవుని పని చేయడానికి మనుష్యుల మీద ఆధారపడతారు. ఎవరైనా డబ్బులు ఇస్తే దేవుని సేవ చెయ్యాలి అనుకుంటారు. దేవుని పని చేస్తాము డబ్బులు ఇవ్వండి అంటూ మనుష్యులను నానా రకాలుగా ప్రేరేపిస్తుంటారు. ఎవరైనా డబ్బులు ఇస్తే దేవుని పని చేయడంలో గొప్పతనం ఏముంది? ఎవరికి వాళ్ళు కష్టపడి పనిచేసి సంపాదించిన డబ్బుతో వారే దేవుని పని చేస్తే కదా దేవున్ని ప్రేమించడం. పోనీ, తను చేసే దేవుని పనికి దేవుడే ఇవ్వాలి అని ఎవరినీ ప్రత్యక్షంగా కాని పరోక్షంగా కాని డబ్బులు అడగకుండా వుంటే దేవుడు ఎవరినైనా ప్రేరేపించి డబ్బులు ఇవ్వడా?

మనం ఇతరులని ప్రేరేపించి డబ్బులు ఇచ్చేటట్లు చేసేదానికి, వారంతట వారు అడక్కుండా ఇచ్చే దానికి తేడా లేదా? డబ్బు లేకపోతే జరగని పని దేవుని పనా? డబ్బులు దొరకలేదని టెన్షన్ పడుతూ దేవుని పని చేయటం, అప్పులు చేసి దేవుని పని చేయటం దేవుడు అంగీకరిస్తాడా? దేవుని పని చేసేవారు ఎప్పుడూ ప్రశాంతంగా, ధైర్యంగా వుండాలి. ఎలాంటి టెన్షన్స్ లేకుండా దేవుని పని చెయ్యాలి. లగ్జరీకి అలవాటు పడి దేవుని పని చేసేవారు, ఆ లగ్జరీని కాపాడు

కోడానికి దేవుని పనినే అడ్డం పెట్టుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. అప్పుడు వారు అక్రమము చేయువారి జాబితాలో చేరిపోతారు. "ప్రభువా, ప్రభువా మేము నీ నామమున ప్రవచింప లేదా? నీ నామమున దయ్యములను వెళ్ళగొట్టలేదా? నీ నామమున అనేకమైన అద్భుతములు చేయలేదా? అని చెప్పుదురు. అప్పుడు – నేను మిమ్మును ఎన్నడును ఎరుగను; అక్రమము చేయువారలారా, నా యొద్ద నుండి పొండని వారితో చెప్పుదును" **(మత్తయి 7:22,23)**

ఎవడును ఇద్దరు యజమానులకు దాసుడుగా నుండ నేరడు. మీరు దేవునికిని సిరికిని దాసులుగా నుండనేరరు అని దేవుడు చెప్పాడు. అంటే ఎవరు కూడా దేవున్ని, డబ్బుని ఒకేసారి ప్రేమించలేరు. దేవున్ని ప్రేమించేవారు డబ్బుని ప్రేమించరు. డబ్బుని ప్రేమించేవారు దేవున్ని ప్రేమించలేరు. ఈ లోకంలో మన అవసరాలన్నీ తీర్చుకోడానికి ఖచ్చితంగా డబ్బు అవసరమే. ఏదేనుతోటలో మంచిచెడ్డల తెలివినిచ్చే చెట్టును వేసింది దేవుడే, అయితే దాని జోలికి వెళ్ళవద్దని ఖచ్చితంగా చెప్పాడు. అలాగే ఈ లోకంలో డబ్బును ప్రవేశపెట్టింది దేవుడే. అయితే డబ్బు మీద ఆధారపడవద్దు అని, డబ్బును ప్రేమించవద్దని దేవుడు చెప్తున్నాడు. అయితే మనిషి డబ్బుకోసం దేవున్నే లెక్క చెయ్యడం లేదు. డబ్బు సంపాదన కోసం అనేక రకాలుగా అన్వేషణ చేస్తున్నాడు. మనిషిని సృష్టించిన దేవుడు మనిషి అవసరాలను తీర్చకుండానే ఉంటాడా? మనిషి ప్రాధమిక అవసరాలు దేవుడు తప్పకుండా తీరుస్తాడు (ఏమి తిందుమో, యేమి త్రాగుదుమో అని మీ ప్రాణమును గూర్చియైనను, యేమి ధరించుకొందమో అని మీ దేహమును గూర్చియైనను చింతింపకుడి... ఆహారము కంటే ప్రాణమును, వస్త్రము కంటే దేహమును గొప్పవి కావా! ఎవడు చింతించుట వలన తన యెత్తు మూరెడెక్కువ చేసికొనగలడు?.. మొదట ఆయన రాజ్యమును, నీతిని వెదకుడి అప్పుడవన్నియు మీకు అనుగ్రహించబడును. **మత్తయి 6:25-30.** అయితే మనిషి దేవుని రాజ్యమును వెదకకుండా తన లగ్జరీ అవసరాలకోసం (టి.వి., ఫ్రిజ్జ్, కారు, బంగళా, బ్యాంకు బ్యాలెన్స్, వగైరా వగైరాలు) డబ్బు సంపాదనే ధ్యేయంగా జీవిస్తున్నాడు.

దేవున్ని అడిగితే ఏదైనా అనుగ్రహిస్తాడుగానీ, వాటి వలన వచ్చే కష్టనష్టాలకు మనిషే బాధ్యత వహించాలి.

మనిషి జీవితం సంతోషంగా, సమాధానంగా సాగిపో వాలంటే దేవున్ని ఆశ్రయించటం తప్ప వేరే మార్గం లేదు. (ధనాపేక్ష సమస్తమైన కీడులకు మూలము, కొందరు దానిని ఆశించి విశ్వాసం నుండి తొలగిపోయి తమ్మును తామే పొడుచుకొనిరి. **1 తిమోతి 6:10;** ధనాపేక్ష లేనివారై మీకు కలిగిన వాటితో తృప్తి పొందియుండుడి. హెబ్రీ 13:5; ధనవంతులగుటకు అపేక్షించువారు శోధనలోను, ఉరిలోను, అవివేక యుక్తములును, హానికరములునైన అనేక దురాశల లోను పడుదురు. **1తిమోతి 6:9;** మనం డబ్బుసంపాదిం చడానికి కారణం మన అవసరాలే కదా!

మన ప్రతి అవసరాన్ని దేవుని యెదుట బలిపీఠం మీద బలివ్వాలి.

మనందరం చస్తాము అని తెలిసి కూడా దేవున్ని లెక్క చెయ్యము. వెర్రివాడా! ఈ రాత్రి నీ ప్రాణము అడుగు చున్నారు, నీవు సిద్ధపరచినవి ఎవనివగును అని దేవుడు అడుగుతాడు. దేవుని యెడల ధనవంతుడు కాక తనకొరకే సమకూర్చుకొనువాడు ఆలాగుననే ఉంటాడని యేసుప్రభువు చెప్పాడు **(లూకా 12:20,21).** చావు ఎప్పుడూ మన పక్కనే ఉంటుంది. కాలుజారి క్రిందపడ్డా, తేలు కుట్టినా, పాము కరచినా, యాక్సిడెంట్ అయినా, గట్టిగా ఒక్క తన్ను తన్నినా మనిషి ప్రాణం పోతుంది. అలాంటిది మనిషి బ్రతుకు. ఏలాంటి భద్రత లేని బ్రతుకు బ్రతకటానికి మనిషి పడే పాట్లు చూసి దేవుడు చాలా బాధపడతాడు. ప్రయాసపడి భారము మోసికొనుచున్న సమస్త జనులారా! నా యొద్దకు రండి, నేను మీకు విశ్రాంతి కలుగుజేస్తాను అని దేవుడు పిలుస్తుంటే ఎవరన్న లెక్క చేస్తున్నారా? కష్టంతో, బాధతో, వేదనతో జీవితాన్ని సాగించడం దేవుని చిత్తం కాదు. జీవితానికి అంతం చావు, ఆ చావు ఎప్పుడు వస్తుందో ఎవరికీ తెలీదు, అయితే దేవున్ని నమ్మిన వారికి దేవుడు నిర్ణయించిన ఆయుష్షు మొత్తం అనుభవిస్తారు. లేకపోతే అర్ధాంతరంగా చస్తారు. మనిషి దేవుని కాపుదల లోనికి తనంతట తానుగా వచ్చినప్పుడు దేవుడు ఆ మనిషికి ఒక కంచె వేస్తాడు (యోబు 1:10).

**అప్పుడు ఎలాంటి ఆపద ఆ మనిషికి రాదు.**

# యేసు ప్రభువు అల్లాతో సమానుడు

గుండాబత్తిని

15. మానవులందరు మట్టిదేహులు. యేసు ప్రభువు దేహమందలి పదార్థము మట్టి కాదు - దేవుని ఆత్మ, దేవుని వాక్కు. అందుచేత ఆయన అందరివంటి మానవుడు కాదు.

16. అల్లా దగ్గర శ్రేష్టమైన పరలోకముంది. అది తెలియక మానవులు - స్త్రీలను, కుమారులను, బంగారు, వెండి రాశులను, శ్రేష్టమైన గుర్రాలను, పశువుల మందలను, సాగుభూములను, మొదలగు వాటిని ఇహలోక సంబంధమైన ఆనందము కొరకు కోరుతారు. **(సుర 3:14)**

యేసు ప్రభువు పరలోకమునుండి దిగివచ్చిన దైవమానవుడు గనుక - పరలోకము యొక్క విలువ ఆయనకు తెలియును. అందుకే పైన చెప్పబడిన భూసంబంధ సుఖాలలో వేటిని ఆయన కోరలేదు, సంపాదించుకోలేదు.

పైగా భూసంబంధమైన వాటిమీదనే మనసు గలిగియున్న మానవులను పరలోకమువైపు అప్రమత్తము చేయుటకై పరలోక రాజ్యము సమీపించియున్నది, మారు మనస్సు పొందండని బోధించసాగారు. **(మత్తయి 4:17)** అందుచేత యేసుప్రభువు అందరివలె ఈ ప్రాపంచిక మానవుడు కాదని తెలియుచున్నది.

17. మానవులు మరణించిన తదుపరి - వేరే రూపాల లోనికి మార్చబడతారు **(సుర 56: 60, 61)**

యేసుప్రభువు మానవుడు కాదు కాబట్టి, భూమి పైకి ఎలా వచ్చారో అలానే పరలోకానికి వెళ్ళిపోయారు. నేటివరకు అలాగే పరలోకములో ఉన్నారు. తిరిగి అలాగే ఈ లోకానికి మరలా వస్తారు. ఆయన మానవుడు కాదు కాబట్టి ఆయన రూపం ఇతర రూపాలలోనికి మార్చబడలేదు. ఎందుకనగా ఆయన దేవుని ఆత్మ గనుక.

18. స్త్రీలు కనిన వారిలో యోహాను (యాహ్యా) కంటే గొప్పవాడు లేడని యేసుప్రభువు చెప్పారు **(లూకా 7:28)**

ఆయన (యేసుప్రభువు) యొక్క చెప్పులవారు విప్పుటకైనను నేను పాత్రుడను కానని యోహాను చెప్పారు **(లూకా 3:16)**

మరి యేసు ప్రభువు మానవుడు కాదని తెలియడం లేదా!

## 2. బైబిలు గ్రంధములో - యేసుప్రభువునకు దేవుని హోదా

1. హీబ్రూ భాషలో ప్రభువు అనే పదానికి అడొన్, అడొనాయ్ అను రెండు పదాలున్నాయి.

2. ఈ రెండు పదాలు యెహోవా దేవునికి, యేసు క్రీస్తునకు ఇద్దరికి మాత్రమే వాడబడినవి.

**3. యెహోవాకు వాడబడినదానికి ఉదాహరణ :**

అందుకు అబ్రామ్ అడొనాయ్ యవే (ప్రభువైన యెహోవా) నాకు నీవు ఏమిచ్చెదవు..... **(ఆది 15:2)**

**4. యేసుక్రీస్తు అడొనాయ్ - అని పిలువబడిన దానికి ఉదాహరణలు :**

**1.** కన్య మరియమ్మ గర్భము ధరించి, జకర్యా ఇంటికి వెళ్ళినది. మరియమ్మను చూడగానే - జకర్యా భార్య ఎలిజబెత్ పరిశుద్ధాత్మతో నిండుకొనినదై ఇలా అన్నారు.

నా అడొనాయ్ (ప్రభువు) తల్లి నా యొద్దకు వచ్చుట నాకెలాగు ప్రాప్తించెను? **(లూకా 1:43)**

**2.** యేసుప్రభువు జన్మించిన రాత్రి దేవదూత గొర్రెల కాపరుల యొద్దకు వెళ్ళి ఏమన్నారంటే - "దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టియున్నాడు. ఈయన అడొనాయ్ మాషీ అఖ్ (ప్రభువైన యేసు)" అని చెప్పారు. **(లూకా 2:11)**

**3.** యేసు ప్రభువు కూడా తాను అడొనాయ్ అని చెప్పుకున్నారు.

రబ్బీ అనియు, అడొనాయ్ అనియు మీరు నన్ను పిలుచుచున్నారు. మీరట్లు పిలుచుట న్యాయమే! కాబట్టి అడొన్, రబ్బి అయిన నేను, మీ పాదములు కడిగినయెడల, మీరు ఒకరి పాదములను ఒకరు కడుగవలసినదే!

**(యోహాను 13:13,14)**

4. యేసుప్రభువు తన దైవత్వమును గూర్చి మరొక విధంగా కూడా చెప్పారు.

తండ్రిని ఘనపరచినట్లుగా, అందరును కుమారుని ఘనపరచవలెనని, తీర్పు తీర్చుటకు సర్వాధికారమును కుమారునికి అప్పగించియున్నాడు. **(యోహాను 5:22,23)**

వీటన్నిటిని బట్టి చూడగా – యేసు ప్రభువునకు కూడా దేవుని హోదా ఉన్నట్లు తెలియుచున్నది.

### 3. యేసు ప్రభువు అల్లాతో సమానుడు

#### 1. ఆది – అంతం :

**అల్లా** : అతడే అందరికీ మొదటివాడును, అందరి కంటే అంతమున నుండువాడును, లోపల, బయట నుండు వాడును మరియు అతడు సర్వ విషయములు తెలిసినవాడు.

**యేసుప్రభువు** : నేనాయనను (యేసును) చూడ గానే చచ్చినవానివలె ఆయన పాదముల యొద్ద పడితిని. ఆయన తన కుడిచేతిని నా మీద ఉంచి నాతో ఇట్లనెను – భయపడకుము; నేను మొదటివాడను, కడపటి వాడను జీవించువాడను; మృతుడనైతిని గాని ఇదిగో యుగయుగ ములు సజీవుడనైయున్నాను. మరియు మరణం యొక్కయు పాతాళలోకము యొక్కయు తాళపు చెవులు నా స్వాధీనము లో ఉన్నవి. **(ప్రకటన 1:17,18)**

స్ముర్నలో ఉన్న సంఘపు దూతకు ఈలాగు వ్రాయుము – మొదటివాడును కడపటివాడునైయుండి, మృతుడై మరల బ్రదికినవాడు చెప్పు సంగతులేవనగా....
**(ప్రకటన 2:8)**

ఇదిగో త్వరగా వచ్చుచున్నాను. వానివాని క్రియల చొప్పున ప్రతివానికిచ్చుటకు నేను సిద్ధపరచిన జీతము నా యొద్ద ఉన్నది. నేనే ఆల్ఫాయు ఓమెగయు, మొదటివాడను కడపటివాడను, ఆదియు అంతమునై యున్నాను.....
**(ప్రకటన 22:12,13,20)**

#### 2. సార్వభౌమాధికారం:

**అల్లా** : భూమ్యాకాశముల ప్రభుత్వము దేవునిదే. దేవుడు సర్వశక్తుడు. **సుర 3:189**

మేమే ప్రాణం పోయుచున్నాము. మేమే చంపు చున్నాము. మేమే అందరికిని వారసులం. **సుర 15:23**

## యేసు క్రీస్తు అల్లాతో సమానుడు

పై వ్యాసమునకు స్పందించిన శ్రీమతి కొడవటి కంటి విక్టోరియా రుక్మిణి రిటైర్డ్ హెడ్ మిస్ట్రెస్ గవర్నమెంటు గర్ల్స్ హైస్కూల్ కంబం ఆంధ్రప్రదేశ్ గారు ఈ క్రింది ప్రవచన వాక్యములు వ్రాసి పంపించారు.

---

ఈ గ్రంధమందున్న ప్రవచన వాక్యములను విను ప్రతివానికి నేను సాక్ష్యమిచ్చునది ఏమనగా – ఎవడైనను వీటిలో మరి ఏదైనను కలిపిన యెడల ఈ గ్రంధములో వ్రాయబడిన తెగుళ్ళు దేవుడు వానికి కలుగజేయును. ఎవడైనను ఈ గ్రంధమందున్న వాక్యములలో ఏదైనను తీసివేసిన యెడల, దేవుడు ఈ గ్రంధములో వ్రాయబడిన జీవ వృక్షములోను, పరిశుద్ధ పట్టణములోను వానికి పాలు లేకుండా చేయుదును. **ప్రకటన 22: 18,19**

ప్రభువైన యేసు కృప పరిశుద్ధులకు తోడై యుం డును గాక! ఆమేన్..! **ప్రకటన 22: 21**

ఇదిగో త్వరగ వచ్చుచున్నాను. వాని వాని క్రియ చొప్పున ప్రతివానికిచ్చుటకు నేను సిద్ధపరచిన జీతము నాయొద్ద ఉన్నది. నేను అల్ఫాయు, ఓమెగయు, మొదటి వాడను కడపటివాడను, ఆదియు అంతమునై యున్నాను. జీవ వృక్షమునకు హక్కుగలవారై, గుమ్మములగుండ ఆ పట్టణములోనికి ప్రవేశించునట్లు తమ వస్త్రములను ఉదుకు కొనువారు ధన్యులు. **ప్రకటన 22:12-14**

సంఘములకోసము ఈ సంగతులనుగూర్చి మీకు సాక్ష్యమిచ్చుటకు యేసు అను నేను నా దూతను పంపి యున్నాను. నేను దావీదు వేరు చిగురును, సంతానమును, ప్రకాశమానమైన వేకువ చుక్కయునై యున్నాను. ఆత్మయు పెండ్లి కుమార్తెయు రమ్ము అని చెప్పుచున్నారు; వినువాడును రమ్ము అని చెప్పవలెను; దప్పిగొనిన వానిని రానిమ్ము; ఇచ్ఛయించువానిని జీవజలమును ఉచితముగా పుచ్చుకొన నిమ్ము. **ప్రకటన 22:16,17**

# ఫాదర్ హయ్యర్ (1793 - 1873)

**(ఆంధ్రలో సేవ 1842 - 1871)**

ఆయన సేవా ఫలితముగ రాజమండ్రిలో ఒక ఇంగ్లీషు మీడియం స్కూలు స్థాపించబడినది. అందులో సుమారు 70 మంది చేరి విద్యనభ్యసించుచుండిరి. ఇదికాక చుట్టుప్రక్కల గ్రామాలలో ఏడు స్కూళ్ళను స్థాపించాడు. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రిలో కలెక్టరుగా పని చేయుచున్న నెవిల్‌గారు గొప్పదైవజనుడు. క్రైస్తవ సేవా కార్య క్రమాలకు ఎంతగానో ఆర్థిక సహాయమొనరించిన వ్యక్తి. అమెరికా నుండి వస్తున్న 125 డాలర్లు ఏ మాత్రము చాలకుండెను. ధవళేశ్వరము ఆనకట్ట నిర్మించుచున్న ప్రధాన ఇంజనీరు సర్ ఆర్థర్ కాటన్ గారు హయ్యరు గారికి 500 డాలర్లు ఇచ్చి, ఆయన సేవను విస్తరింపచేయుటకు దోహదం చేశారు. అయితే ప్రధానముగా అమెరికానుండి రావలసిన నిధులు రాకపోవుటచే, సువార్త పని అరకొరగా జరుగు చుండుటయే గాక గ్రామములలో సంఘాలను స్థాపించుటకు అవకాశములు సన్నగిల్లుతున్నవి.

**7. అమెరికాకు రెండవసారి ప్రయాణము (1857)**

దినదినమునకు ఆంధ్ర దేశములోని పరిస్థితులు క్లిష్టముగా మారుతున్నవి. వీనికి తోడు అమెరికా నుండి వచ్చే ఆర్థిక సహాయము అంతంతమాత్రంగా ఉన్నది. ఆదరణ కూడా కరువైనది. తనకు ఎంతో అండగా నిలిచే కలెక్టరు స్టోక్స్‌గారు 1856లో ఇంగ్లాండు వెళ్ళిపోయారు. (1880లో ఇంగ్లాండులో చనిపోయారు). వీటన్నిటికి తోడుగా స్వదేశములోని సంఘములు కూడ నిర్వీర్యముగా నున్నవి. తాను షష్ఠి పూర్తి చేసుకున్నాడు. కనుక విదేశ పరిచర్య ముగించుకొని, స్వదేశములోనే సేవచేయుట మంచిదని తలంచాడు. యువకులు, నేర్పరులైన మిషనరీలు విదేశములలో, మరి హిందూదేశము వంటి దేశములలో సేవచేసిన యెడల మరి ఎక్కువగా దేవుని రాజ్యము విస్తరించ గలదని తలంచెను. పరిస్థితులకు తలవొగ్గుట కాదు గాని సువార్త సేవ మరి విశేషముగా జరుగవలెనన్నదే తన మనోగతము. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని స్వదేశమునకు వెళ్ళవలయునను బలీయమైన కోరిక కలిగిన వాడై 1858 జూలైలో అమెరికాలోని మాతృసంఘమునకు ఒక లేఖ వ్రాశాడు. ఈ లేఖ వెనుక రెండు ముఖ్య కారణములు ఉన్నవి. (1) ఒకే స్థలములో ఒకే రకమైన పని చాలాకాలంగా చేయుట ఆయనకు అంతగా ఇష్టము లేదు. (2) జర్మనీలో ఉన్న తన అన్నగారైన ప్రిసోసిటన్ హయ్యరు చాలా ముసలి వాడైనాడు. ఆయన చనిపోక ముందు ఒకసారైనా తప్పని సరిగా చూడవలయునను బలమైన కోరిక.

ఎంతగా ఎదురు చూచినా తన ఉత్తరమునకు జవాబు రాకపోవుటచే నిరాశచెందాడు హయ్యరుగారు. రాజమండ్రి పనిని కెప్టెన్ టెయిలర్ గారికి అప్పగించి, మద్రాసు బయలుదేరాడు. అక్కడ "బెంటిక్" అను ఓడ అమెరికా వెళ్ళుటకు సిద్ధముగా ఉన్నది. ఆ ఓడ నెక్కి ప్రయాణము సాగించాడు. అవి ఇండియాలో సిపాయిల తిరుగుబాటు జరుగుతున్న రోజులు. ఈ లోపు అమెరికా నుండి జవాబు వచ్చింది. "మిషనుతో సంబంధ బాంధ వ్యాలు తెగతెంపుల చేసుకొనవలయుననునదే నీ నిశ్చయమైన యెడల అమెరికాకు రావచ్చున"ని వ్రాశారు. అప్పటికే ఎర్రసముద్రము మీదుగా ప్రయాణము సాగించాడు హయ్యరు. సినాయి ద్వీపకల్పపు పర్వత శిఖరములను చూచి ఆనందించాడు. అదే ఓడలో ఇంగ్లాండు వెళ్ళుచున్న 100 మంది ఆంగ్ల సైనికులకు మోషే దేవుని దగ్గర నుండి పది ఆజ్ఞల పలకలను తీసుకొని వచ్చిన సంఘటనను గూర్చి సవిస్తరముగా బోధించినాడు. ప్రయాణములో కూడ తన కర్తవ్యమును విస్మరించలేదు హయ్యరుగారు. సమయ మందును, అసమయమందును సువార్తను ప్రకటించాలను దానిని మరచిపోలేదు.

ఇంతలో ఓడ ఈజిప్టులోని కైరో చేరినది. ప్రపంచములోని సప్త అద్భుతములలో ఒకటైన పిరమిడ్లను చూచి ఎంత సంబరపడినాడో చెప్పలేము. అలెగ్జాండ్రియా నగరమును దర్శించిన తర్వాత పాలస్తీనా, యెరూషలేము,

బెత్లేహేములను దర్శించి ధన్యుడైనాడు. మృత సముద్రమును కూడా చూచి తరించినాడు. ఆహా! ఎంత ధన్యత! ప్రపంచము లోని పలువింతలను, పవిత్ర స్థలములను దర్శించాడంటే ఎంత గొప్ప భాగ్యము, దీవెన! "ఆయన కృపను బట్టియు నరులకు ఆయన చేయు ఆశ్చర్య కార్యములను బట్టియు వారు యెహోవాకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుదురు గాక!" **(కీర్తనలు 107:31)** కాన్‌స్టాంట్ నోపిల్ మీదుగా జర్మనీ చేరినాడు మన హయ్యరు. అన్నగారిని చూచి సుమారు 50 సంవత్సరములైనది. అన్నగారిని దర్శించినాడు, ఒకరి మెడ మీద ఒకరు పడి గాఢముగా కౌగిలించుకొన్నారు. శరీరము పులకరించినది. ఏమి ఆ అనుబంధము! ఆ అనుభూతి మాటలకందదు. యోసేపు తన తండ్రిని, అన్నలను కలిసినట్లున్నది **(ఆదికాండము 45:4).** అన్న గారితో కొన్ని దినములు గడిపిన తరువాత అమెరికాకు ప్రయాణమైనాడు. న్యూయార్కు పట్టణము **(ఆగష్టు 6,1857)** నుండి పెన్సిల్వేనియా వెళ్ళాడు. వాస్తవానికి హయ్యరు ఇండియా వదలి రాకూడదు. స్పాయిస్ పట్టణములో నున్న తన కుమార్తె హెన్రిటాను, మరి ఇద్దరు కుమార్తెలను కలుసుకొనినాడు. పిల్లల పిల్లలను చూచి ఆనంద భాష్పములను రాల్చినాడు. "నీవు ధన్యుడవు. నీ పిల్లల పిల్లను చూచెదవు" **(కీర్త 128:6)** అన్న వాక్య దీవెన నెరవేరింది. హెన్రిటా భర్త జార్జి స్నైడర్ తన భార్య, బిడ్డలను విడిచి ఎన్నడో వెళ్ళిపోయిన విషయము విని చాలా చింతించినాడు. వృద్ధాప్యంలో ఉన్న హయ్యరును ఈ విషయం ఎంతో కృంగదీసింది. అయినా, అతడు తన "గురి" యొద్దకే పరుగెడుతున్నాడు.

హయ్యరు నిరాడంబరజీవి, పొదుపరి కూడా. తన జీతము చాలా తక్కువైనను ధూమపానము, మత్తుపానీ యములను సేవించుట మొదలగు దురభ్యాసములనెన్నడు దరికిరానీయకుండ, తన ఆదాయమును పొదుపుగా వాడుకుంటూ పెద్ద మొత్తమును కూడబెట్టగలిగినాడు. పొదుపుగా ఉండుటయే సంపాదన. ఆ విధముగా కూడబెట్టిన ధనము నుండి 1000 డాలర్లు పరిశుద్ధ పౌలు దేవాలయము నకు విరాళమిచ్చినాడు. నేటి క్రైస్తవులలో కొందరు తమ వ్యసనములను విడచినట్లైతే వారి కుటుంబములు సుఖపడ తాయి, సంఘమునకు కూడ ఎంతో మేలు చేయవచ్చును. 1000 డాలర్ల మీద వచ్చే 60 డాలర్ల వడ్డీతో పేరిష్‌లోని బీదలకు, అనాధలకు, రొట్టెలు, పిండి, వస్త్రములు దానము చేయవలసినదిగా కోరెను. "తండ్రియైన దేవుని యెదుట పవిత్రమును నిష్కళంకమునైన భక్తి యేదనగా – దిక్కులేని పిల్లలను, విధవరాండ్రను వారి ఇబ్బందిలో పరామర్శిం చుటయు, ఇహలోక మాలిన్యము తన కంటకుండ తన్ను తాను కాపాడుకొనుటయునే" **(యాకోబు 1:27).** సువార్తను బోధించుట మంచిదే. దానితో పాటు బీదసాదలను కూడా పరామర్శించాలి. "మిక్కిలి అల్పులైన ఈ నా సహోదరులలో ఒకనికి మీరు చేసిన యెడల నాకును చేసినట్లే" **(మత్త 25:40).** పరిశుద్ధ పౌలు పట్టణములో ఒక సంఘమును ఏర్పాటు చేసి, వారికి ఒక దేవాలయమును కట్టించినాడు హయ్యరుగారు. రెండవసారి అమెరికా వచ్చినప్పుడు అక్కడి సంఘములను బలపరిచినాడు.

సోమర్ సెట్‌లో నున్న తన కుమార్తె హెన్రిటా తోను, మనుమరాండ్రతోను ఆనందించుచు కాలము గడుపుతూ దేవుని పిలుపు కొరకు ఎదురు చూస్తున్న తనకు, తన పెన్సిల్వేనియా సినడు నుండి పిలుపు వచ్చినది. యూరపు నుండి వలస వచ్చిన జర్మనులు, స్కాండినేవి యనులు మిన్నెసోటా రాష్ట్రములో ఉన్నారనీ, వారి మధ్య సేవ చేయవలెననీ ఆహ్వానమందినది. సేవాభారము కలిగిన హయ్యరు పరిశుద్ధ పౌలు పట్టణంలో 70 మంది సభ్యులతో ఒక సంఘమును స్థాపించెను. అదే సంవత్సరము (1857) లో 44 మందికి బాప్తీస్మము, 16 మందికి నిర్ధారణ, 109 మందికి ప్రభురాత్రి భోజన సంస్కారమునిచ్చెను. ఎంత గొప్ప సేవ! 1858 జనవరిలో దేవాలయ నిర్మాణము కొరకు స్థలము కొనబడినది. "ఇతడు నేను ఏర్పరచుకొనిన సాధనము" (అపో.కా. 9:15) అంటే హయ్యరు గారేనేమో. 300 మందికి ఇంగ్లీషులోను, జర్మను భాషలోను ప్రసం గించుచు, దేవుని వాక్యమును విశదపరచుచున్న ద్విభాషి. క్రీ.శ. 1857 నుండి 1869 వరకు మిన్నెసోటా రాష్ట్రములో సేవచేశాడు. 1859 నాటికే అనేక మంది యువకులను పాస్టర్లుగా తయారుచేశాడు. **(సశేషం)**

## మీ జీవితానికో అద్భుతం అవసరమా?

అలాగైతే గుంటూరు, కన్నావారు 4వ లైన్లోని ఎల్షద్దాయ్‌చర్చిలో

**ప్రతినెల రెండవ శనివారం రాత్రి 10గంటల నుండి ఉదయం 5 గంటల వరకు**

ప్రజలందరికీ **జరిగే సంపూర్ణరాత్రి ప్రార్థనారాధన** లో ఆహ్వానం

బంధుమిత్ర సమేతంగా పాల్గొని దైవాశీస్సులు పొందండి.
అంతర్జాతీయ సువార్తికులు, అద్భుతఘడియ T.V.కార్యక్రమ సందేశకులు
(9 నిమిషాలు గుండె ఆగి మృతిచెంది యేసుప్రభుని కృపవలన
సజీవులైన) **బిషప్ డా॥ శాంతవర్ధన్ గారు** దైవ
సందేశమిచ్చి ప్రతిఒక్కరికి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.

గమనిక: గుంటూరు, ఎల్షద్దాయ్‌చర్చిలో ప్రతి ఆదివారం ఆరాధన
ఉదయం 11-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గం॥ల వరకు

ప్రతి మూడవ శనివారం సా॥ 6 గం॥ల నుండి రాత్రి 10గం॥ల వరకు విజయవాడ,
ప్రభోధబుక్‌సెంటర్, C.S.I ఆడిటోరియంలో వీరిచే మహిమాన్వితసభ జరిగించబడును.
ప్రతి సోమవారం ఉదయం **గం. 6-30 ని.లకు "అద్భుతఘడియ"T.V**
కార్యక్రమం '**శుభవార్త**' **T.V** ఛానల్లో వెలువడును.
అత్యవసరప్రార్థనాఅక్కరలకుఫోన్(0863)2354536,సెల్:09848113886

Email:santhavardhan@yahoo.com.
Web:www.goodnewsmessengers.org.in

ABUNDANT LIFE STUDIES, P.O. BOX-318,
GUNTUR-522004 (CELL:9959952838)
Website:www.abundantlifestudies.org.in

**సమృద్ధి జీవం అధ్యయనాలు**
(ఇంగ్లీష్, తెలుగు భాషలలో)
ఉచిత కరస్పాండెన్స్ కోర్సుల నిమిత్తం నేడే మాకు వ్రాయండి.
మా అడ్రస్: అబండెంట్ లైఫ్ స్టడీస్, పోస్ట్‌బాక్స్-318,
గుంటూరు-522004 (ఫోన్:9959952838)

**మీ వీడియో, ఆడియో అక్కరలకై సంప్రదించండి**
**జేకి డిజిటల్స్**

1/2 సూర్యటవర్స్(బెంజిసర్కిల్ వద్ద)
నారాచంద్రబాబునాయుడు కాలనీ
విజయవాడ-520010
(ఫోన్:9849819094)

*For your*
**VIDEO & AUDIO
NEEDS VISIT
JAKIE DIGITALS,
VIJAYAWADA-520010**

# సువార్తలేని కరువు ప్రాంతములు

**10 గ్రామములకు ఒక్క సువార్తీకుడు, సంఘకాపరి కూడా లేని సువార్త కరువు ప్రాంతముల విషయములో ఆత్మల భారము కలిగిన సువార్తీకులు, సంఘకాపరులు, మిషన్ ఆర్గనైజేషన్స్ మమ్ములను సంప్రదించినచో పై ప్రాంతముల వివరములు తెలియజేసెదము.**



క్విజ్ **71**

# ఫిబ్రవరి నెల ప్రశ్నలు

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచటమే
ఈ శీర్షిక ఉద్దేశ్యం.

## ప్రసంగి 7 నుండి - 12 వరకు

**1. ఫైర్ అండ్ లవ్లీ కాకుండా ముఖమును కాంతివంతముగా చేసేది ఏమిటని ప్రసంగి తెలియజేశారు?**

**2. తినుట కోసము లేక తిండిపోతులకు అధికారము ఇచ్చుట చెడ్డదని జ్ఞానియైన సొలోమోను ఎక్కడ చెప్పారు?**

**3. ప్రసంగి పుస్తకములో వేదాంతమో వైరాగ్యమో, తర్కమో, వైజ్ఞానమో, వితండమో వున్నదనిపించును. కానీ ఆ జ్ఞాని చెప్పిన ముగింపు లేక పరమార్ధమేమి?**

### ఈ నెల పోషకులు :

**డిశెంబరు 2010 నుండి జనవరి 24, 2011 వరకు మాకు చేరినవి.**

| | | |
|---|---|---|
| బిషప్.డా॥ఎమ్.ఎస్.శాంతవర్ధన్ | గుంటూరు | 2500 |
| కుమారి సరోజిని దానం | అమెరికా | 2000 |
| శ్రీ ఎ. యిర్మియా | హైదరాబాదు | 2000 |
| శ్రీమతి జక్కం వజ్రలీల | హైదరాబాదు | 2000 |
| శ్రీ యడవల్లి ప్రసాదరావు | వరంగల్ | 2000 |
| కుమారి జయశీలిని | హైదరాబాదు | 2000 |
| కుమారి హోప్ | అమెరికా | 1000 |
| కుమారి అనిత | కర్నూలు | 1000 |
| బ్రదర్ కె. యోహాను | తెనాలి | 1000 |
| అపోస్థలుడు ఎబినేజరు | హైదరాబాదు | 1000 |
| శ్రీ జడ్.సి.దేవదానము | కర్నూలు | 1000 |
| డా॥పిక్కిలి హుస్సేనయ్య | బేస్తవారిపేట | 1000 |
| శ్రీ నిమ్మగడ్డ సుధీర్ | హైదరాబాదు | 1000 |
| శ్రీమతి సరళా ఎలీషా | గుంటూరు | 1000 |
| శ్రీ వెంకటరంగం, పల్లవి డ్రస్సెస్ | ఒంగోలు | 700 |
| శ్రీమతి శారా అబ్రహాం | కాకినాడ | 500 |
| శ్రీమతి అరుణ ఇమ్మానుయేలు | ఒంగోలు | 500 |
| శ్రీమతి నాగేశ్వరి భాస్కర్ | హైదరాబాదు | 500 |
| శ్రీ హ్యారీ బెన్నిసన్ | బెంగుళూరు | 500 |
| శ్రీమతి జయమ్మ | కావలి | 500 |
| శ్రీమతి చోరగుడి కనికరమ్మ | కోలవెన్ను | 300 |
| శ్రీమతి దేవకరుణమ్మ | చీరాల | 300 |

జనవరి నెల ప్రశ్నలకు జవాబులు:

**1. కీర్తనాకారుడైన సొలొమోను "గర్భఫలము యెహోవా ఇచ్చు బహుమానము" అన్నారు. కాని ప్రసంగి అయిన సొలొమోను చెప్పె "దేవుడు ఇచ్చు బహుమానము" ఏమి?**

**జవాబు :** మరియు ప్రతివాడు అన్నపానములు పుచ్చుకొనుచు తన కష్టార్జితమువలన సుఖమనుభవించుట దేవుడిచ్చు బహుమానమే అని తెలుసుకొంటిని.

**(ప్రసంగి 3:13)**

**2. వ్యవసాయమునకు ప్రాముఖ్యమిచ్చిన వై.యస్.ఆర్. గారు ప్రసంగి అయిన సొలోమోను మాట అనుసరించారు అని చాలామంది అంటారు. ఆ మాట ఏమిటి?**

**జవాబు:** ఏ దేశములో రాజు భూమి విషయమై శ్రద్ధ పుచ్చుకొనునో ఆ దేశమునకు సర్వ విషయములయందు మేలు కలుగును. **(ప్రసంగి 5:9)**

**జవాబులు ప్రతి నెల 15 తేది లోపల మాకు చేరవలయును.**

**జవాబులు ప్రయత్నించిన వారు :**

**శ్రీమతి బి. ఆనిమేరి ( హైదరాబాదు)**
**శ్రీమతి జి. అన్నమ్మడానియేలు (నరసరావుపేట)**
**శ్రీమతి శాంతాగ్రేస్ (మచిలీపట్నం)**
**పాల్వాయి ధర్మేష్ (కె.సముద్రం)**
**శ్రీమతి పి.యమ్. సుశీల రాజారావు (నరసరావు పేట)**
**శ్రీమతి సి.హెచ్. సంపూర్ణ సాల్మన్ (నరసరావు పేట)**
**లాజరస్ (నిడదవోలు)**
**డి. అబ్రాహాం శామ్యూల్‌శర్మ (నిడుబ్రోలు)**
**శ్రీమతి బి. ఆంధ్ర (నిడదవోలు)**
**శ్రీమతి టి. క్రిష్టియానమ్మ (నందికొట్కూరు)**
**జెడ్. స్టాన్లీ శేఖర్ (గిద్దలూరు)**

| | | |
|---|---|---|
| రెవ. డేవిడ్ నీలకాంత్ | నెల్లూరు | 300 |
| రెవ. మద్దులూరి బోయజు | ఒంగోలు | 300 |
| సహోదరి ఉషాప్రియ | వరంగల్ | 300 |
| శ్రీమతి కూచిపూడి సౌభాగ్యం | ఒంగోలు | 200 |
| శ్రీ తెంటు రాజశేఖర్ | విజయవాడ | 200 |
| కుమారి రిబ్కా | నాగులపాడు | 200 |
| శ్రీ జంగాల ఆనంద్ | ఒంగోలు | 200 |
| శ్రీ జుటెకె ఫ్రాంక్లిన్ | రామాయపట్నం | 200 |
| శ్రీమతి నీలిమ | కావలి | 200 |

పెద్ద కథ

# విశ్వాసంలో మరో మెట్టు 16

బెంగుళూరులో నుండి ఒంగోలు చేరిన తర్వాత బెంగుళూరులో సామ్యేలుకు సన్మానం చేసిన సంగతి తెలిసికొనిన ఒంగోలు స్నేహితులు అభినందనలు తెలిపారు.

కాని ఓ పుణ్యస్త్రీ అభినందనలు పంపించటం సామ్యేలుకు చాల ఆనందం కలిగించింది. ఆమె సామ్యేలుకు అన్ని విషయాలలోను, అత్యున్నత స్థితిలో అంటే, మానసిక మయిన విషయాలలోను మెదడుకు సంబంధించిన జ్ఞానము లోను చాల ఎత్తులో ఎదిగి ఉండినదని భావించేవాడు. ఆమె పేరు బుజ్జి – అసలు పేరు మల్లిక.

యవ్వనములో సహజంగా జనించే పరస్పర ప్రేమ, సహజసిద్ధమైన ప్రేమ, బలమైన ఆకర్షణ వారిద్దరిలో యదార్థంగా సంభవించినా, కులం, మతం, అంతస్థు నాటి కుటుంబాలలోని అంతర్యం, అంకులార్పణ ఊహనే నిర్జీవం చేశారు. మరెన్నడు కూడా జీవింపజేసే ప్రయత్నం జరగలేదు.

చిన్నతనములోనే ఆమెకు వివాహము జరిగినది. ఆమెకు అప్పుడు పదహారు సంవత్సరాల వయస్సు. చదువు ఎలిమెంటరీతో ముగిసినా, సంస్కారమును ప్రతి రోజు ఆమె సంతన చేసుకొనేది. ఆమె నివశించేపల్లె పట్టణాలకు దూరం. రేడియోలు లేని రోజుల్లో పెరిగింది.

వివాహము జరిగేటంతవరకు పుట్టినిల్లు తప్పితే మరొ ఇల్లు తెలియదు. చుట్టుప్రక్కల కూడ చదువు, సంస్కా రమున్న స్నేహితులు ఎవరులేరు. అసలు ఆమె ఇంటికి మరో ఇంటివారు రావటం కూడ సామ్యేలు ఎన్నడు చూడలేదు. సాయంకాలం అన్నానికి వచ్చే చాకలి అమ్మాయి తప్ప.

పొలం పాలేరులు పొలంలోనే! ఆమె ఊరికి ఆరు మైళ్ళదూరములో సముద్రమున్నది. ఆమె ఎన్నడు చూడలేదు. ఆమె ఇంటికి రెండు మైళ్ళదూరంలో ఉప్పు కొటారులు (ఉప్పు తయారుచేసేది) ఉన్నవి. ఆమెకు ఉప్పు ఎలా వస్తుందో తెలియదు.

సామ్యేలు స్నేహితుడు ఆ పల్లెలో నుండి ఆరు మైళ్ళు రోజు పట్నం వచ్చి కాలేజి చదివేవాడు. సామ్యేలు సహవాసం ముదిరిన తర్వాత ఒంగోలులో సామ్యేలు దగ్గరే ఉండి చదివాడు. సెలవులో ఎన్నిరోజులున్నా – సామ్యేలు తన పల్లెలోనే ఉన్నందున – అతని తల్లిదండ్రులు సామ్యేలుకు కూడా తల్లిదండ్రులు అయ్యారు.

మల్లిక వివాహమైన తర్వాత ఇంకా పేదరికములో జీవించింది. దానికి కారణాలు వెదకినా కనిపించవు. సామ్యేలు యేసును గురించి అందరికి చెబుతుండేవాడు. అలానే 'మల్లిక' కి కూడా చెప్పాడు. ఆమె యేసును హత్తుకున్నది. అందువలన ఆమె సంస్కారము ఇంకా ఎదిగింది. నిండు కుండలోని నీరు కుండపగిలి పోకముందే బిందెలోకి మార్చబడినవి. అందువలన నిండు నీరయిన ఆమె జీవితానికి "డోకా" లేదనుకొనేవాడు సామ్యేలు.

1962లో బి.ఎ. పాసైన తర్వాత సామ్యేలు తన స్నేహితుడు పరిశెపోగు దగ్గరకి చేరి ఏదైనా ఉద్యోగము సంపాదించు కోవాలనుకున్నాడు. ఉద్యోగము దొరికే వరకు తన గదికి దగ్గరలో ఉన్న ఓ కారు మెకానిక్ దగ్గర చేరాడు. రోజు ఉదయం పాతగుడ్డలు వేసుకొని కారు షెడ్డులో పని నేర్చుకొనేవాడు. తాను బి.ఎ. చదివానని ఎవరికి చెప్పలేదు. ఆ రోజుల్లో బి.ఎ. చదివితే నేడు ఐ.ఎ.యస్. చదివిన ఘనత. తన అన్న ఇక్కడ ఆఫీసులో పనిచేస్తున్నట్లు చెప్పాడు. వారు ఏమి చదివావని అడగలేదు. సామ్యేలు వారికి చెప్పలేదు. అలా ఓ నెల గడచిపోయింది.

పరిశెపోగు సామ్యేలు "చంచల్‌గుడ"లోని గవర్న మెంటు ప్రింటింగ్ ప్రెస్‌లో "ప్రూఫ్ రీడరు"గా ఉద్యోగం చేస్తున్నాడు. జీతం 68 రూపాయలు. సామ్యేలుకు భోజనము పెట్టగలడు కాని చేఖర్చుకు డబ్బు ఎలా ఇవ్వగలడు? టీ ఖరీదు పది పైసలు, అయినా అవి దొరికేవి కాదు. సామ్యేలుకు గవర్నమెంటు ప్రింటింగ్ ప్రెస్ పేరు మీద ఉత్తరాలు వచ్చేవి. రోజు ఉత్తరాల గూడు దగ్గరకి వెళ్ళేవాడు. రెండు రోజులకు ఒక ఉత్తరం ఎవరో ఒకరు వ్రాసేవారు. అన్నీ పోస్టుకార్డులే.

ఓ రోజు ఓ లావాటి కవరు వచ్చింది. ఇంత

లావుగా ఉంది ఏమిటి? ఇంకా నయం ఇంత లావుగా ఉన్నా ఇది ఎవరు తీయలేదు అనుకొని ఆతృతగా విప్ప దీశాడు. ఉందులో బాగ నలిగిపోయిన నాలుగు రూపాయ కాగితాలు నాలుగు అర్ధరూపాయబిల్లలు ఉన్నాయి.

అవి 'మల్లి' పంపించింది. ఆ డబ్బులు, ఆ నోట్లు, వీటి విలువ ఎంత? ఇప్పటికి ఇది జరిగి యాభై సంవత్స రాలు గడచిపోయాయి. ఆ ఆరు రూపాయల విలువ ఎంత? ఇప్పటికి జవాబు రాలేదు సామ్యేలుకు.

ఎంత కష్టపడి, ఎంతకాలం దాచిపెట్టి పంపించిన డబ్బు అది. నెలరోజుల్లో సామ్యేలుకు అన్నిరకాల వాళ్ళు చివరికి కన్న తల్లిదండ్రులు కూడా ఉత్తరాలు వ్రాశారు. కాని ఎవరు సామ్యేలుకు ఒక్క రూపాయి కూడ పంపలేదు. అవతల మనిషిని గురించి ఆలోచించేటప్పుడు ఆ మనిషి యొక్క కష్టాలు, బాధలు గురించి ఆలోచించటమే కదా నిజమైన సంస్కారం. మల్లిక ఆ డబ్బులు పెట్టి, మరలా కవరు తెప్పించుకోవటానికి అందులో డబ్బులు పెట్టి ఎవరికయినా, నమ్మకమైన వారికి ఇచ్చి ఎఱ్ఱపెట్టిలో వేయించటానికి ఎన్ని కష్టాలు పడినదో.

నిజానికి ఆ డబ్బు సామ్యేలుకు ఎంతో డబ్బు. ఆ డబ్బులు ఓ నెల రోజులు వాడుకున్నాడు. కాని, ఈ యాభై సంవత్సరాలలో మల్లిక రుణం తీర్చుకోగలనా? అని ఆలోచి స్తూనే ఉన్నాడు.

మల్లిక దగ్గర నుండి అభినందన అందుకొని నప్పుడు సామ్యేలు మరొకసారి జ్ఞాపకం చేసుకున్నాడు. తను ఎన్నడు ఆమె అంత ఎత్తుకు ఎదగలేదని.

ఆమె సంస్కారానికి కారణం – ఆ రోజుల్లో అంటే 1960లో కోడూరి కౌసల్య, ముప్పాళ్ళ రంగనాయకమ్మ, యద్దనపూడి సులోచన రాణి, మాదిరెడ్డి వీరి ప్రభావము – మనుష్యుల మీద పావలా పుస్తకం ఆంధ్రప్రభ వీక్లీ ద్వారా కలిగిందని అనుకునేవాడు. కాని ఈనాడు ఆ పత్రికలు లేవు. అంత ప్రభావితం చేసే రచయితలు లేరు. నేటికాలంలో మంత్రాలు, మాయలు ఉదహరించి మనుష్యుల మనస్సు లను ప్రభావితం చేయచూసేవారే. వారి కోవకు చెందిన చదువరులకు సంస్కారం ఎంత ఉంటుంది?

కాలేజి రోజులు గుర్తుకు వచ్చినప్పుడు సామ్యేలును కాలేజి రోజుల్లో ప్రభావితము చేసిన వ్యక్తిత్వాలు రెండు. ఒకటి తెలుగు లెక్చరల్ ధారా రామనాథశాస్త్రి గారు మరో లెక్చరర్ కృష్ణకాంత్‌గారు.

శాస్త్రిగారు మితభాషి కాని మతభాషి కాదు. అందరిని అర్థం చేసుకొనేవాడు. ఆయన పాఠం చెబుతుంటే ఆ సంఘటనలోకి క్లాసంతటిని తనతో తీసుకొని వెళ్ళేవారు. వేణి సంహరణం (ద్రౌపతి వెంట్రుకలు) పాఠం ఆయన ఒక్కడే వివరించగలరని ఇప్పటికి అనుకుంటారు సామ్యేలు. కృష్ణ కాంత్‌గారు ఏ విషయమైన ఒక టాపిక్ తీసుకొంటే వింటున్న వారికి ఊపిరి ఆగిపోయిందో, ఆడుతుందో లెక్చర్ ఆగిన తర్వాతనే చూసుకొనేవారు. ఆయన గాలి పీల్చుకోటానికి కూడా సమయం ఇవ్వకుండా ఎలా మాట్లాడుతాడు? అనుకునేవాడు.

కృష్ణకాంత్ గారిని చూడటానికి వెళ్ళాడు సామ్యేలు. ఆయన హౌసింగ్‌బోర్డు కాలనీ ఆఫీసు ఎదురుగా ఇల్లు అన్నారు. కాబట్టి తేలికగానే ఇల్లు కనుక్కొన్నాడు. ఆయన చాల సంతోషంచి చాలసేపు మాట్లాడిన తర్వాత సామ్యేలు తాను రచించిన పుస్తకాలలో రెండు ఆయన కిచ్చాడు. సార్! ధారా రామనాథశాస్త్రి గారిని చూడాలని ఉంది అన్నాడు సామ్యేలు. ఇక్కడికి చాల దగ్గరే అని అడ్రసు చెప్పారు. రామనాథశాస్త్రి గారి ఫోన్ నెంబరు కూడా ఇచ్చారు.

సామ్యేలు చాల సంతోషంగా కృష్ణకాంత్ గారితో మాట్లాడిన తృప్తితో ఇంటికి వచ్చి, రామనాథశాస్త్రి గారికి ఫోన్ చేసాడు. ఆయన దొరకలేదు. అలా ఓ నెలలో నాలుగు సార్లు ప్రయత్నించి చూసాడు. ఆయన దొరకలేదు. అందులో ఆశ్చర్యపోవలసిన పనిలేదు. ఏదైనా రైలు ఎక్కి కాని, బస్సు ఎక్కి ఎవరైనా చదువుకున్న వారితో – ధారా రామనాథ శాస్త్రి గారు మీకు తెలుసా? అని అడిగితే వాళ్ళు నవ్వుతారు. ఎందుకంటే ఆయన తెలియనిది ఎవరికి? ఆయనను మీరు చూసారా? అంటే చూడలేదు కాని, రేడియోలో, టీవిలో ఆయన ప్రసంగాలు విన్నాము, వారి నాట్యావాధనము చూసాము అంటారు. నాట్యావధానము సృష్టించినది ఆయనే.

**(సశేషం)**

# ప్రభువు చేసిన ఆశ్చర్యకార్యాలు

**శ్రీమతి రత్నకుమారి హానోకు - ఇబ్రహీం పట్నం, కరీంనగర్ డిస్ట్రిక్ట్**

యెహోవా ఇల్లు కట్టించని యెడల దాని కట్టువారి ప్రయాసము వ్యర్థమే! దేవుని నామానికి స్తోత్రములు!

**కీర్తనలు 127:1**

దేవుడు ద్వారము తెరువగా మూసే శక్తి ఎవ్వరికి లేదు. ఈ సంఘటన నా జీవితంలో నేను ప్రభువు కొరకు పడిన అవమానములు, అపనిందల నుండి కొంత ఉపశమనం కలిగించినది. పడగొట్టుటయు, నిలబెట్టుటయు ఆయన చిత్తము.

ఇంటి స్థలము కొనడానికి అడ్వాన్స్ ఇచ్చినప్పుడు చాలామంది వెళ్ళి ఆమెకు ఇవ్వవద్దు అని చెప్పారు. అయితే ఆయన హృదయం మారిపోకుండా అదే స్థలం ఇవ్వడం నాకు ఆశ్చర్యం కలిగించింది.

ఇల్లు కట్టడానికి నా దగ్గర డబ్బులేదు. బ్యాంక్ వాళ్ళు కొంత కడితే ఇస్తారు. అయినా ప్రార్థన పూర్వకంగా బ్యాంక్‌కి వెళ్ళి అడిగాను. అయ్యా! నా దగ్గర డబ్బులేదు. మీరు ఇస్తే కడతాను అని అడిగాను. రూలు ప్రకారం ఇవ్వరు. బ్యాంక్ మేనేజరు చాల దయగా నా పరిస్థితి అర్థం చేసుకొని 50,000రూ. నా అకౌంటులో వేశారు. అయినా స్థలం ఆయనకు 45,000 వేలు కట్టాలి. మరి పునాది వేసి బ్యాంక్ వాళ్ళకు ఎలా చూపాలి? అయినా స్థలం ఆయనకే డబ్బు కట్టాము. మళ్ళీ బ్యాంక్‌లో డబ్బు కావాలంటే పునాది వేసి చూపించాలి. పునాదికి మెటీరియల్, కూలివారికి 60,000రూ కావాలి. నాకు బ్యాంక్ వాళ్ళు 4,50,000రూ మంజూరు చేశారు.

ఇంటి ప్లాన్ గీసిన ఇంజనీయర్ 5,00,000రూ పెట్టుకుంటే 2,50,000రూ. మంజూరి చేస్తారు అని చెప్పారు. నేను నా స్థలం చుట్టు ప్రహరీ గోడ కట్టించి, ఒక బావి, రెండు రూములు రేకులు వేస్తే ఈ డబ్బు సరిపోతుంది అనుకున్నాను. ఆ బ్యాంక్ మేనేజర్ ట్రాన్స్‌ఫర్ అవుతూ నాకు 4,50,000రూ మంజూరి చేసి నెలకు **<u>43000</u>**రూ జీతంలో కట్టింగ్ పెట్టి కంప్యూటర్‌లో ఫీడ్ చేసి నేను ప్లాన్ గీయించిన బిల్డింగ్ ప్రకారం కట్టి చూపాలి అని నాకు కాగితాలు ఇచ్చారు.

ఆ కాగితాలు చూసి నాకు వణుకు వచ్చింది. నేను ఎలా కట్టాలి? 4,00,000 ఈ డబ్బు సరిపోదు పన్నెండు లక్షలు కావాలని మేస్త్రీ చెప్పాడు. నా మొఖం తెల్లబోయింది. భయం నన్ను ఆవరించింది. ఎందుకంటే నాకు అప్పులంటే విపరీతమైన భయం. అప్పులు చెయ్యటం నాకు, నా భర్తకు ఇష్టం లేదు. అందుకనే ఉన్నదాని కంటే తక్కువగా బ్రతకడం నేర్చుకున్నాను.

దేవుడు నాతో మాట్లాడుతున్నాడు. భయపడకు సమస్త ఉపద్రవములలో నిన్ను విమోచించాను. ఈ డబ్బు నీకు ఇప్పిస్తాను డబ్బు ఇవ్వలేని వాడను కాదు కదా! అని నాతో మాట్లాడాడు. నా భర్త నాతో మాట్లాడటం లేదు. ఈ బాకీలు ఏంటి? ఈ బాధ ఏంటి? అని సణగడం మొదలు పెట్టాడు. కాని నేను నీళ్ళమీద నడుస్తున్న క్రీస్తును చూస్తున్నాను. పేతురు ప్రభువు వైపు చూస్తున్నంతసేపు మునిగిపోలేదు. కావున నా ప్రభువు వెన్నుతట్టి భుజ బలమై నన్ను ఇల్లు కట్టడానికి ప్రోత్సహించాడు. అందరు కృంగజేశారు. కాని యేసు బలం నాలో ఉండి నన్ను నడిపించింది.

ఇల్లు పునాది విషయంలో అన్ని విచిత్రమైన పరిస్థితుల నుండి ప్రభువు నడిపించారు. ఊరు పెద్దలు, సర్పంచి వాళ్ళు రావాలి. వస్తారో, రారో అనుకున్నాను కాని వచ్చారు.

ఇల్లు కట్టడానికి ముగ్గురు మేస్త్రీలు మారారు. మేస్త్రీలు ఇల్లు కట్టడానికి ముందుకు రాలేదు. ఈ మేడమ్ దగ్గర డబ్బులేదు. బ్యాంక్ వాళ్ళు ఇవ్వకపోతే మాకు ఇవ్వలేదు అనే ఉద్దేశ్యముతో పునాది ఒక్కళ్ళు, ఇటుక పని ఒక్కళ్ళు, ప్లాస్టరింగ్ పనికి ఒక్కళ్ళు కుదిరారు. అసలు ఇల్లు కట్టబడటం

షద్రక్, మెషక్, అబెద్నాగోలు అగ్నిగుండలో ఉన్నప్పుడు వీళ్ళు ఎలా కాలిపోలేదు అని అందరు ఆశ్చర్యపడినట్లు, నన్ను చూస్తున్న వాళ్ళు ఈ ఇల్లు కట్టలేదు ఆగి పోతుంది అనుకొని మేస్త్రీలను భయపెట్టారు. నేను అలా ఈ సమస్యలో నశించిపోతానని అనుకున్నారు. కాని ఊరంతా ఎగతాళి చెయ్యడానికి నా వైపు చూస్తున్నారు. కాని ఆశ్చర్యరీతిలో పూర్తి అయ్యింది. డబ్బు రేపు కావాలి? ఎలా! అనుకుం టుంటే వేలకు వేలు ఇచ్చారు. అవసరమైనవి అడిగి మరీ ఇచ్చారు. దేవునికి స్తోత్రం.

చాలా ఇండ్లు కట్టడం నేను చూచినప్పుడు చాలా వరకు కొన్ని పనులు ఆగిపోయి మేస్త్రీల చుట్టు తిరగడం నేను చూశాను. మేస్త్రీలు నన్ను కూడ చాల ఇబ్బంది పెట్టారు. కాని ప్రతి రోజు ప్రభువైపు నా చేతులెత్తి మొరపెట్టాను. సిగ్గు కలుగనియ్యకు ప్రభువా! అందరు నా వైపు చూస్తున్నారు అని ప్రార్థించేదాన్ని.

ఫ్లోరింగ్ దగ్గరకు వచ్చేసరికి ఎటూ తోచలేదు. ఏమి చేయ్యలి? డబ్బు లేదు. అన్ని పనులైనట్లు ఇది కూడ ప్రభువే చేస్తాడు అనుకున్నాను. నేను అతిశయించకుండా ఏమి చెయ్యలి? సిమెంట్ ఫ్లోరింగ్ చేయిస్తాను అని అనుకు న్నాను.

ఒక ఆమె నా దగ్గరకు వచ్చింది. ఇల్లు చూసి అమ్మ నీకు ఒక లక్ష ఇస్తాను సిమెంట్‌తో ఫ్లోరింగ్ చేయించకు మార్బుల్ వేయించు అని అన్నది. నేను అంత డబ్బు వద్దు 50,000 ఇవ్వమని అడిగాను. మరుసటిరోజు యాభై వేలు తెచ్చి ఇచ్చింది. మార్బుల్ షాప్‌కి వెళ్ళి అన్నిటికంటే తక్కువది నేను నా భర్త సెలక్షన్ చేశాము. కాని అది పెద్ద ఏస్ ఫీట్ 35రూపాయలకే ఇచ్చాడు. చిన్న ముక్కల ధర పెద్ద ఏస్‌కి దొరకడం నాకు చాలా ఆశ్చర్యం అనిపించింది. చాలా ప్రార్థించాను - నువ్వు ఇచ్చిందే చాలు ప్రభువా! అని అనుకున్నాను.

దాన్ని పాలిష్ పట్టిన తరువాత చూసి అందరు ఆశ్చర్యపోయారు. ఒక అడుగుకి దీని ధర 50రూపాయలు. అందరు మీ యందు దేవుడున్నాడని అన్నారు.

నేను ఎంత ఏడ్చుకున్నానో! ప్రభువా! ఈ ధనవంతుల మధ్య నన్నెందుకు తెచ్చారు. ఎక్కడో పేదోళ్ళ మధ్య ఉంచితే తక్కువగా నేను బ్రతికేదాన్ని కదా! అని. వాళ్ళను ధనవంతులనుగా నేనే చేశాను. నువ్వు నా బిడ్డవు, అంటే నేను రాజుని, నువ్వు నా బిడ్డవు. నిన్ను నేను ధన వంతులు ఆశ్చర్యపోయేల చేయగలను అని అన్నాడు.

చూడండి! మన తలంపులు ఆయన తలంపుల వంటివి కాదు ఆయన బిడ్డల కోసం ఏవి సిద్ధపరచెనో అవి కంటికి కనపడలేదు. మనుష్యుల హృదయమునకు గోచరం కాలేదు.

తన యందు యదార్ధ హృదయం గల వారిని బలపరచుటకై యెహోవా కనుదృష్టి లోకమందంతటా సంచారం చేయుచున్నది.

నేను నా తండ్రి పనిని నమ్మకంగా చేయాలి అనుకున్నప్పుడు ఆయనకు నా పట్ల అంతకంటే ఎక్కువ ప్రేమ ఉంటుంది కదా!

యదార్థవంతులను ఆయన వర్ధిల్ల జేయును. దేవునికి స్తోత్రం!

ఈ ఇల్లు కట్టేటప్పుడు ఇంతకుముందు మా మీదకు తగాదాలకు వచ్చిన వాళ్ళే చాలా సహాయం చేశారు. ఈ ఊరు నుండి వెళ్ళిపోండి అన్నవాళ్ళే ఉపసర్పంచ్ స్లాబ్ వేయగా సిమెంట్ తక్కువ పడింది. వెంటనే కావాలి వాళ్ళు కుడిప్రక్కనే ఇల్లు కట్టుకుంటున్నారు. ఆ పరిస్థితిలో 15 సంచుల సిమెంట్ పంపించాడు. ఒకసారి ట్రాక్టర్‌తో ఇసుక ఫ్రీగా పంపాడు. చూడండి శత్రువులను మిత్రులుగా చేసేవాడు మన యేసయ్యే కదా!

ప్రాణాలు తీస్తామన్నా ప్రభువు ఉండమన్న స్థలం నండి వెళ్ళలేదు. ఎందుకంటే నాకు వాళ్ళందరికంటే ప్రభువు చాలా శక్తిమంతుడుగా కనిపిస్తాడు. కాబట్టి ఎవ్వరికి ఎప్పుడు భయపడలేదు. ఇల్లు కట్టటం పూర్తి అయిన తరువాత ఆ ఇల్లు ఒక అద్భుతమైన, ప్రార్ధనా మందిరముగా ప్రభువు ఆశీర్వ దించారు. ఆయనకు నా కృతజ్ఞతా స్తుతులు చెల్లించు కున్నాను. ఆమేన్! హల్లేల్లూయా!

# ఇశ్రాయేలు దేవుడు

డి.జె. ప్రకాశ్

ఈ సంఘటన నర్సరావుపేటలో జరిగింది. 1944 ప్రాంతంలో ఒక సాయంకాల సమయం సుమారు ఆరు గంటలు. మాటలు సరిగా రాని మూడు సంవత్సరాల వయస్సున్న ఒక బాలుడు అప్పుడే స్నానం చేసి, నడుముకు చిన్న తువ్వాలు చుట్టుకొని ఇంటి ముందు నిలబడి ఉన్నాడు. రోడ్డు మీద వెళ్తున్న సినిమా బండిని, దాని వెంట వెళుతున్న పిల్లల గుంపును అనుసరించి సినిమా హాలు వరకు వెళ్ళాడు. ఏడుస్తున్న ఆ పిల్లవాడిని ఒక మిఠాయికొట్టు యజమాని ఆదరించాడు. తన యింటికి తీసుకొని వెళ్ళాడు. అన్నం పెట్టి, బట్టలు ఇచ్చాడు. అయిదు వారాలు గడిచిపోయాయి. ఆ పిల్లవాడి కోసం తల్లిదండ్రులు, బంధువులు అన్ని చోట్ల వెతుకుతున్నారు. కాని పిల్లవాడు దొరకలేదు. ఎందుకంటే ఆ బాలుని స్వగ్రామం పదిమైళ్ళ దూరంలో ఉన్న సంత మాగులూరు. బంధువుల ఇంటికి వచ్చాడు. ఇక్కడ అతని ఎరిగినవారు ఎవరూ లేరు.

ఒకరోజు ఉదయం వీధిలో వెళ్ళుతున్న తన తండ్రిని చూసిన ఆ పిల్లవాడు "నాన్నా" అని పెద్దగా పిలిచాడు. తండ్రి పరుగు వచ్చి కుమారుని ప్రేమతో కౌగిలించుకున్నాడు. తప్పిపోయి దొరికిన కుమారుని చూసి అత్యానందభరితుడయ్యాడు. మిఠాయి అంగడి యజమానికి ధన్యవాదాలు చెప్పి కుమారుని ఇంటికి తీసుకొని వెళ్ళాడు.

ఆ బాలుడు పెరిగి పెద్దవాడయ్యాడు. తల్లిదండ్రుల కు చెప్పకుండా వెళ్ళి సైన్యంలో చేరాడు. అవి 1966లో ఇండియా, పాకిస్తాన్ దేశాల మధ్య యుద్ధం జరుగుతున్న రోజులు. ఇండియా సైనికులు పంజాబు రాష్ట్రంలో సరిహద్దు వెంబడి కాపలా కాస్తున్నారు. శత్రువులు మన దేశంలోకి చొచ్చుకొని రాకుండా రాత్రంబవళ్ళు ఎంతో జాగరూకులై కాపలా కాస్తున్నారు. వాళ్ళు సరిహద్దు వెంట బంకర్లు (నలుగురు దాగుకొని ఉండదగిన గుంటలు) త్రవ్వుకొని శత్రువులకు కనిపించ కుండా వాటిలోనే ఉంటున్నారు. ఒక రాత్రి వేళ, కొంచెం దూరంలో వేరొక బంకరులోని మిత్రులు ఈ యువకున్ని ఆహ్వానించారు. ఆ రాత్రికి తమ దగ్గర ఉండి, మంచి హిందీ సినిమా పాటలు వినిపించమని కోరారు. యువకుడు రహస్యంగా వాళ్ళ బంకరుకు వెళ్ళాడు. అందరు కలిసి రాత్రి చాలసేపటి వరకు నవ్వులతో, పాటల తో గడిపారు. రాత్రి రెండు గంటల తర్వాత వాళ్ళకు ఒక యుద్ధ టాంకరు తిరిగి వెళ్ళిన శబ్దం. మధ్యలో బాంబు శబ్ధం వినిపించాయి. ఎక్కడో ఏదో ఘోరం జరిగింది అనుకున్నారు. ఉదయాన్నే వెళ్ళి చూస్తే ఆ యువకుడు ఉండిన బంకరులోని ముగ్గురు సైనికులు, ఇంకా కొన్ని బంకర్లలోని 10,12 మంది సైనికులు బాంబుల దాడికి మరణించి ఉన్నారు. తన ప్రియమిత్రులు చనిపోయి నందుకు ఆ యువకుడు చాల బాధపడ్డాడు. అయితే ఆశ్చర్యరీతిగా తనను ప్రక్క బంకరుకు పంపించి కాపాడిన దేవదేవునికి కృతజ్ఞతలు తెలిపాడు. ఆ యువకుడు మిలటరి నుండి వచ్చిన తర్వాత పెండ్లి చేసుకున్నాడు. నలుగురు పిల్లలకు తండ్రి అయ్యాడు. ప్రస్తుతం ఒక క్రైస్తవ మాస పత్రికకు సంపాదకునిగా ఉన్నాడు. ఆ యువకుని పేరు డి.జె. ప్రకాశ్.

పై సంఘటనను గురించి వినిన మనకు ఈ బైబిలు వాక్యము జ్ఞాపకం వస్తుంది.

"ఇశ్రాయేలును కాపాడువాడు కునుకడు, నిద్రపోదు"

**(కీర్తనలు 121:4)**

# దైవ - కృప

సి. హెచ్. కనికరమ్మ, కోలవెన్ను

ప్రసంగాలు వ్రాయవద్దని అంటున్నారు. అది ఒక కాపరి పత్రికయందలి వ్యాసం మీకు వ్రాస్తున్నాను. క్షమించండి.

**ఇదీ సంగతి :-** ఆ ఊళ్ళో పేరొందిన అజ్ఞాతవాది అతడు. దేవుని గురించి తెలుసుకోడానికి ఏదీ సాధ్యం కాదని అతని వ్రతం. అదే ఊరిలో అందరిచేత భక్తుడనిపించుకునే క్రైస్తవుడుండేవాడు. పదుగురూ అతను గురించి శ్లాగిస్తుంటే, ఆ నాస్తికునికి తల మండిపోయేది. ఈ సంగతి ఏదో తెలుసుకుంటేనే కాని ఇద్దరూ అదే ఊళ్ళో ఉండటం అసాధ్యమని, ఆ విషయం ఇద్దరు ముగ్గురు మేధావుల సమక్షంలో తేలగొడితేనే గాని తనవాదమే చతికిలబడే ప్రమాదం ఉండదని వాళ్ళతో కలసి విశ్వాసి ఇంటికి వచ్చాడు. క్రైస్తవుడు దేవునితో గల సన్నిహిత సంబంధాన్ని క్రీస్తుయేసు నందు తాను గ్రహించిన జీవన సత్యాలను గురించి చెబుతూ యేసుక్రీస్తులో తాను తనలో యేసుక్రీస్తు ఎలాగు సహజీవనం సాగిస్తున్నారో నిరూపించడానికి **యోహాను సువార్త 15వ** అధ్యాయములోను **గలతీ 2:20లో** ఉన్న సందేశాన్ని వినజెప్తూతూ యేసుక్రీస్తు దేవునిలో ఒక వ్యక్తి పొందేది అనుభవమే కానీ ఉత్త మాట కాదు. వినేది, అని నిస్సం దేహంగా తెలియజేశాడు. "యేసుతో నేను నాతో యేసును జీవిస్తున్నా"మని చెప్పిన మాటకు చూడవచ్చిన అజ్ఞాతవాసి దిశలు మారుమ్రోగేట్టు పెద్ద శబ్దంతో నవ్వి "ఏడ్చినట్టే ఉంది తెలివి. దేవుడితో నీవుండడ మేమిటి? నీలో దేవుడు ఉండడ మేమిటి?" కాస్త ఇంగిత జ్ఞానమైనా ఉండొద్దా?" అన్నాడు. మిగిలిన వాళ్ళంతా ఒళ్ళు విరబడ్డట్టు నవ్వారు. ఇతగాడి ప్రపంచ తార్కికజ్ఞానానికి ఇదంతా తన తోకను తానే తడుముకునే కుక్కలాగా దాని తోకను అదే మింగబోయే పాములాగ ఉంది. కాస్త విడదీసి నీ వేదాంతం ఏమిటో చెప్పమ్మా! చూద్దాం...

వాడిలో వీడట – వీడిలోనే వాడట! భలే అన్నాడులే ఇంకా వికటంగా! ఎన్నో!

విశ్వాసి లేచి నిల్చున్నాడు. చలికాలం గది మూలన బొగ్గుల మంట భగభగ మండుతోంది. అగ్గిని అప్పుడప్పుడు రేపుతూ ఉండటానికి ఉపయోగించే కంచుచువ్వను తీసి అగ్గిలో కుక్కినాడు. ఇదేమిటి చెప్పమంటూ అందరు చూస్తుండగా కాస్సేపటికి ఆ చువ్వ బాగా కాలి అదీ నిప్పు లాగే భగభగ లాడింది. "సోదరా కాస్త ఇలా రా! చుశావా? ఈ కడ్డీ ముందు నిప్పులో ఉంది. ఇప్పుడు నిప్పు కడ్డీలో ఉంది.

యేసులో విశ్వాసి, విశ్వాసిలో యేసు పరస్పరంగా నివశించడమంటే తమకిప్పుడు అర్ధమై ఉంటుంది. అని క్రైస్తవుడు చెప్పేసరికి, పెట్టుకున్న ఇంకేదో జ్ఞాపకం వచ్చిన వారివలె అందరూ జారుకున్నారు. నవ్వాలో, ఏడ్వాలో తెలిక వెనక్కి చూడకుండా మరీ వెళ్ళిపోయారు.

ఈ వ్యాసం ఆదివారం ఆరాధనలో చదివి విని పించాను. అందరు హల్లేలూయ చెప్పి, చప్పట్లు కొట్టారు.

**ప్రసంగములు పత్రికలో ప్రచురణ కొరకు పంపవద్దు**

# కీ॥శే॥ వై.యస్. చిన్నకొండా రెడ్డి గారు

5

**తండ్రిని గూర్చి... ప్రకాశరెడ్డిగారు**

కొన్ని సందర్భాలలో విసుకు కలిగి నా ముఖ్యమైన స్నేహితులతో నా భక్తి జీవితం గురించి ప్రస్తావించినప్పుడు వారు ఆ సందర్భంలో నాతో చెప్పిన మాటలు నా కళ్ళు తెరిపించాయి. "ఆమె ప్రార్ధనలవల్లె నీ ప్రయాణాలు, వ్యాపారాలు, సక్రమంగా జరుగుతున్నాయి. రాత్రిళ్ళు ప్రయాణంలో ఎన్నో ప్రమాదాలు జరగవచ్చు, అయినా నీకు ఏనాడూ ప్రమాదం జరగలేదు, నీ బండికూడా ఎప్పుడూ చెడిపోలేదు. అంటే ఆమె ప్రార్ధనా శక్తివలనే అని నీవను కోవచ్చు గదా!" అని నాతో అన్నారు.

ఫ్యాక్టరీ ఫౌండేషన్ వేసే రోజు నాన్నగారు నాతో ఏమన్నారంటే – "నీవేమో మైన్స్, ఆఫీస్ అని బైట పనుల్లో తిరుగుతావు. పిల్లలేమో కాలేజికి వెళ్ళుతుంటారు. ఫ్యాక్టరీలో ఎవరుంటారు?" అని అడిగారు.

అప్పుడు నాన్నగారితో ఓ మాట చెప్పాను, మా నాన్నగారిని గూర్చి అందరూ ఒకప్పుడు – కొండారెడ్డి మిషనులో ఉన్నాడని చెప్పుకునేవారు. మరలా అలాంటి మాటనేను వినాలనే ఉద్దేశ్యంతో తప్ప, ఫ్యాక్టరీలో వ్యాపారం చెయ్యాలని కాదు – అని అన్నప్పుడు, "ఇంత మొండితనం మంచిది కాదని" అన్నారు. ఇది ఇలా ఉండగా, ఫ్యాక్టరీలో లాభాలు రాలేదు. పెట్టుబడిలో రూ. 20,000/–లు వాడుకున్నానని నాన్నగారు నాతో చెప్పినప్పుడు లాభం కోసం, వ్యాపారం కోసం కాదని ముందే చెప్పాను గదా! అని అన్నాను. అప్పుడాయన చెప్పాల్సిన బాధ్యత నాకుంది అన్నారు.

గంగిరెడ్డి బావగారి హాస్పటల్ కన్‌స్ట్రక్షన్ సమయంలో కూడా చాలాసార్లు నా అభిప్రాయం కోసం వచ్చి అడిగారు. ఆయన నాకు ఇచ్చిన గౌరవం ఏ తండ్రి తన బిడ్డలకు ఇచ్చి ఉండరని నా అభిప్రాయం.

**కుటుంబంలో సాన్నిహిత్యం:**

కుటుంబమంతటిలో మా నాన్నగారికి నాకు ఉన్న సాన్నిహిత్యం మిగతా ఎవ్వరితో లేదని నా అభిప్రాయము. వ్యాపార విషయాలలో ఓ తండ్రిగానే కాకుండా ఎంతో ఆప్యాయత కనబరచేవారు. ఇద్దరం ఎన్నోసార్లు కఠినంగా మాట్లాడకున్న సందర్భాలు ఉన్నాయి. ఇద్దరం కలిసి ఏడ్చుకున్న సందర్భాలు ఉన్నాయి. అయినప్పటికి మరుసటి నిమిషంలోనే ఒకరి మనస్సు ఒకరం విప్పి మాట్లాడుకోవడం అన్నింటికంటే ప్రాముఖ్యత సంతరించుకుంది.

కొన్ని సందర్భాలలో నన్ను చాలా మొండివాడనని అనేవారు. కొన్నిసార్లు నా దగ్గర ఉంటే నెమ్మదిగా ఉందని అనేవారు. అలాంటి సందర్భాలలో నా అనుభూతి వర్ణించ నలవికాని విధంగా ఉండేది.

**ఏ తండ్రి తన కుమారునితో నీ దగ్గర నాకు మనశ్శాంతి ఉంది అని అంటారో ఆ కుమారుని జన్మ సార్ధకమవుతుంది. అలాంటప్పుడు ప్రాణం పోయినా బాధలేదనిపిస్తుంది. ఆ రోజున అన్ని సాధించాననే నమ్మకం కలిగింది.**

1993 సం॥ జూలై నెల 13వ తేది సాయంత్రం 6 గం॥ల సమయంలో కుటుంబ విషయంలో అన్నదమ్ములం ఆయన దగ్గరకు వెళ్ళి కఠినంగా మాట్లాడి, మనస్సు నొప్పించి అందరం మా ఇంటికి వచ్చేసాము. అప్పుడు నిదానంగా ఆలోచిస్తే ఆ రోజు ఆయన పుట్టిన రోజని గుర్తుకు వచ్చి, అందరం ఎంతో బాధపడి ఆ క్షణమే ఫోనులో క్షమించమని అడిగి ఉదయమే మీరు చెప్పినట్లు నడచుకుంటామని మేమంతా ఆయనకు మాట ఇచ్చాము.

మేము మాట్లాడుతున్న సమయంలో మా నాన్న గారి బాధను అప్పుడు ఆ పరిస్థితిలో మేము గమనించలేక పోయాము. 14వ తేది ఉదయం ఆయన దగ్గరకు వెళ్ళి క్షమాపణ అడిగాము.

ఆ రోజు దాదాపు ఉదయం 10 గం॥ సమయంలో ఆఖరి తమ్ముడు జోసఫ్ రెడ్డి ఫోన్ చేసి నాన్నగారికి ఊపిరితిత్తుల నుండి నీరు తీసి చెక్‌చేస్తే రక్తము, చీము వచ్చిందని చాలా విచారముగా మాట్లాడినప్పుడు నాకు ఏడ్పు

ఆగలేదు. వెంటనే హాస్పటల్‌కు వెళ్ళాను. ల్యాబ్‌లో రిపోర్టు ప్రకారం దాదాపు మధ్యాహ్నం 2 గం॥ల సమయాన, ఆయనకు క్యాన్సర్ అని రిజల్ట్ వచ్చింది.

డా॥ గంగిరెడ్డి బావగారి సలహా మేరకు హైద్రాబాద్ వెళ్ళాము. 15వ తేది మెడ్విన్ హాస్పెటల్‌లో చేర్పించి, అక్కడ కీమో థెరపీ చేయించి 23 రోజుల తరువాత పులివెందులకు తీసుకొచ్చి, గంగిరెడ్డి బావగారి హాస్పెటల్ లోనే ఉంచాము. ఆ రోజు నేను "నడిపించు నా నావ" అనే పాట పాడి, ప్రార్థనచేసి, నిద్రపట్టే వరకు ఉండి ఇంటికి వెళ్ళిపోయాము.

ఉదయాన్నే తిరిగి హాస్పెటల్‌కు వెళ్ళినప్పుడు ఆయన నన్ను వదలి ఎక్కడికి వెళ్ళవద్దని అడిగాడు. అందుకు నేను – మీరు డిశ్చార్జి అయ్యేంతవరకు మీతోనే ఉంటాను, ఎక్కడికీ వెళ్ళనని చెప్పాను. ఆ కారణాన ఏదైనా క్యాంప్ ఉన్నా వెంటనే వెళ్ళి వచ్చేవాణ్ణి. ఆయన ఆశీర్వాదంవలనే నేను ఇప్పటికీ నా వ్యాపార సంబంధమైన ఆర్డర్లకోసం క్యాంపులకు వెళ్ళే అవసరం రాలేదు. చనిపోయే ముందు రోజు మా అందరిమీద చేతులుంచి "గాడ్ బ్లెస్ యు" అని ఆశీర్వదిస్తున్న సమయంలో ఊళ్ళో చాలామంది ఆయన ఆశీర్వాదంకోసం రావడం చెప్పుకోవలసిన విషయం. మా నాన్నగారు గంగిరెడ్డి బావగారి హాస్పెటల్లో ఉన్న మూడు నెలలు మా మేనమామ చెన్నారెడ్డిగారు, వారి కుమారులైన జనార్ధనరెడ్డి, రాజశేఖర్ రెడ్డి గార్లు నాన్న గారికి ఎంతో ప్రేమతో పరిచర్య చేసారు.

నాన్నగారు ఎవ్వరితో మాటపడే మనషికాదు. ఒకవేళ ఎవరైనా ఏమైనా అన్నా కూడా ఎదురు మాట్లాడ కుండా ఇంటికి వచ్చి బాధపడేవారు. కష్టాలు ఎన్నున్నా నిత్యం ప్రార్ధనలో సమయాన్ని గడిపేవారు. హాస్పెటల్లో ఉన్నంత కాలం నిత్యం సువార్త వినడం, ప్రార్థనలు చేయడమే వారి జీవిత విధానం. ఎవ్వరి గురించి అనవసరంగా మాట్లాడేవారు కాదు. చివరి రోజుల్లో నా ప్రాణం ఆదివారం పోతే బాగుండును అని ఆశపడేవారు. సాయంత్రం 5.30 గం॥ల ప్రాంతంలో ప్రభుదాస్ చిన్నాన్నను బాగా కలవ రించారు. నాన్న గారు కోరుకున్నట్లుగానే 1993 సం॥ నవంబరు 14 ఆదివారం తుది శ్వాస వదిలి నిత్య విశ్రాంతి లో ప్రవేశించారు.

**(సశేషం)**


## ఎస్.యం.ఎస్. (వాయిస్/టెక్ట్స్) పరిచర్య




**ఎవరైనా ప్రతిరోజు దేవుని వాక్యము (టెక్ట్స్) ఉచితంగా పొందగోరినచో లేదా మీ ప్రియులకు పంపగోరినచో**

**99 0 88 22 365 Days**

**నెంబరును సంప్రదించగలరు.**

ప్రతిరోజు 'హన్నాకృప' పాఠకులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు దేవుని వాక్యము SMS చేయుటకు సహకారము అందించుచున్న వారందరికి వందనములు. ఈ పరిచర్య ద్వారా ఎంతోమంది ఆత్మీయ మేలులు పొందుచున్నందుకు దేవునికి స్తోత్రములు చెల్లించుచున్నాము.

# శారా అబ్రాహాము

పాస్టరు గారు నా వయస్సుని బట్టి ఆశ్చర్య పోయారు. ఇంటికెళ్ళమన్నారు. రిక్షాలో ఎవరినైనా తోడు పంపిస్తానన్నారు. కాని – దేవునికి స్తోత్రాలు ఆ మీటింగ్‌కి వెళ్ళాను. పాటలు పాడాను. కొద్దిగా కాలు రఫ్ అయి మంట పెడ్తునే ఉంది. అందరూ దేవుని కాపుదలకి ఆశ్చర్యపడ్డారు. హల్లేలూయా!

నా 56వ ఏట స్కూటర్ నడుపుట ప్రారంభించాను. 2 సంIIల వరకూ నైట్ మీటింగ్స్‌కి స్కూటర్ తీసుకెళ్ళటానికి భయపడ్డాను. తర్వాత నుండి రాత్రుళ్ళో కూడ స్కూటర్ నడుపుతున్నాను యేసయ్య కృపచేత!

నేను నమ్మిన యేసయ్య – ప్రాణం ఉన్న ప్రతి జీవిని ప్రేమిస్తాడు. దాన్ని ఆదరిస్తాడని మా ఇంట్లో జరిగిన స్వస్థత కార్యం తెలుస్తుంది.

మా ఇంటి కుక్కని బయట ఊర కుక్క కరిచింది. అంతే బొచ్చు ఊడిపోయి, కరిచిన చోట పుండుపడి ఒళ్ళంతా చీడలా ఆవరించి బోడే అంతా పాడై చెడు వాసన వస్తూ, తిండి మానేసింది. చిక్కిపోయి నడువలేని దీన స్థితికి వచ్చేసింది. వెటర్నరీ డాక్టరు దగ్గరకి తీసుకెళ్తే, చనిపోయ్యే స్థితికి వచ్చిన దాన్ని తీసుకొని వచ్చారు, ఏ మందులూ పనిచేయవు, బోడే అంతా పాయిజన్ అయిపోయింది అన్నారు. మీరు మీ ప్రయత్నం చేయండి, నేను ప్రార్ధన చేస్తాను మాకు మా యేసయ్య ఉన్నాడు అన్నాను. దేవుని శక్తి ఆ మందులలో ప్రవేశించింది కాబోలు – మా బాబు చాల శ్రద్ధగా చూసాడు. మందులు వాడాము. దేవుని దీవెన లను బట్టి మా టిప్పు మామూలు అయి చాల బొచ్చు పెరిగి, మరల మూడు సార్లు పిల్లల్ని పెట్టింది. మా ఇరుగుపొరుగు వారందరూ చాలా ఆశ్చర్యపోయారు. ఇదెంత అద్భుతం కదా! దేవునికి సోత్రములు, కుక్కని చావబొయ్యే స్థితిలోనుండి బ్రతికించాడు.

బొప్పాయి చెట్టు ప్రధమ ఫలం మా పాస్టరుగారికి ఇవ్వగా అది చేదు అని తెల్సి ప్రార్ధన ఆయిల్‌తో ప్రార్ధన చేయించాను ఆయనతో. ఇంక తర్వాత కాయలన్నీ ఎంతో మధురాతి మధురంగా పంచదార అద్దుకుని తినినంత రుచిగా ఉన్నాయి. హల్లేలూయా!

2004లో మా వారికి ఆటోయాక్సిడెంటు అయిందని ఆ విషయం తెలిసి క్రైస్తవ సోదరీలు అన్య సోదరీలు ఎమన్నారో తెలుసా – ఆ ప్రదేశం చాల భయం కరమైనది. రక్తం కన్పించింది కనుక అక్కడ బలి కోరేది. అన్నయ్య గారికి కోడితో దిష్టితీసి ఆ యాక్సిడెంటు ప్లేసులో ఆ కోడిని కోసేయాలి, అక్కడే ఆ కోడిని విడిచి రావాలి అలా చేయండి అని చెప్పారు. చెప్పగా చెప్పగా విని నాకు భయం కలిగి – తండ్రి! ఏడు వారాలు స్త్రీల ప్రార్ధన పెడుతాను. అదే దిష్టితీసినట్లు అని ప్రార్ధించి, ఏడు వారాల ప్రార్ధన కూటములు స్త్రీలు కలిసి చేసాము. అంతే! అన్ని దోషాలు దేవుడు తుడిచిపెట్టాడు. దేవుని నామానికి స్తోత్రములు.

ఇలా రాసుకుంటూ పోతే, వివరించాల్సిన ఆశ్చర్య కార్యాలు చాలా ఉన్నాయి. నాకు శక్యం కాదు నిజదేవునికి నా జీవితకాలం ఎంతో ఋణపడి ఉన్నాను.

ఒక్కసారి మా కుక్కకి కేన్సర్ అని వైద్యుని ద్వారా తెలిసింది. కుక్క వయస్సు ఐదు సంవత్సరాలు. మనష్యులకే కేన్సర్ తగ్గటం లేదు కుక్కలకి తగుతుందా?లాభంలేదు. చనిపోవటానికి ఇంజక్షన్ ఇచ్చేస్తాను అని డాక్టర్ గారు అంటే మా ఇంట్లో ఎవ్వరూ అంగీకరించలేకపోయాము. నేను దుఃఖపడి, కన్నీటి ప్రార్ధన చేసుకున్నాను. నమ్మదగిన దేవుడు మన యేసయ్య. మా కుక్క లూసీని కాపాడినాడు, ఐదు సంవత్సరాలు ఆయుష్షను పెంచాడు. అందరూ ఆశ్చర్య పడినారు.

మా కుమారుని బిడ్డ జగత్‌కి సంIIన్నర వయసులో రెండుసార్లు ఫిట్స్ వ్యాధి వచ్చింది. హైఫీవరుతో ఉండగా మా ఇంటికి పంపేటప్పుడు వాడి అమ్మమ్మ, వదినగారు చాలా జాగ్రత్తగా చూడాలండీ. ఇప్పటికే రెండుసార్లు ఫిట్స్ వచ్చింది. మూడవసారి రాకూడదు అంటూ అతి దీనంగా తన ప్రేమను వ్యక్తం చేసింది. మా ఇంట్లో యేసయ్య

ఉన్నాడు. ఫిట్స్ మా వరకూ రానీయడు, తునిలోనే ఫిట్స్ ఉండిపోతుంది అన్నాను దేవుని పై నమ్మకభారంతో. నాలుగు సంవత్సరాలు పూర్తి అయి అయిదు సంవత్సరాలోకి రెండు నెలల్లో ప్రవేశిస్తున్నాడు. దేవుని అద్భుతకార్యం కదా!

మా రెండవ కుమార్తె బేబికి కూడా చాలా ఆశ్చర్య కార్యాలు చేసారు యేసయ్య. అల్లుడు కరుణాకర్ చాలా విశ్వాసి. ఎన్నో అద్భుతాలు పొందారు.

మా బాబుకి కోడలకి మనస్పర్థలు రాగా, నాకు చాల వేదన కలిగి ఎందరితోనో ప్రార్ధనలు చేయించాను. నేను 2009లో నా అలంకరణ (వస్తువులు) విడిచి పెట్టానని ఇది వరలో ప్రార్ధనలో అన్నాను. వీళ్ళకి ఐక్యత కలిగించి, వీళ్ళ జీవితాలు సరిచేయమని ఒకరోజు 2006లో నవంబరు నెలలోనే వస్తువులు వదిలాను. 16వ రోజుకి – తునిలోనే ప్రభువుని తెలుసుకుని ఆయన మార్గంలో ఉంటున్నవారి ద్వారా పెద్దమనుష్యులుగా విచారించి ఇద్దరినీ కోప్పడి, సఖ్యతని చేకూర్చారు. ఇదెంత ఆశ్చర్యకార్యమండీ! విడి పోతారేమో, ఎంతెంత గొడవలు జరుగుతాయో, మర్యాద గౌరవ ప్రతిష్టలు పోతాయి. అన్యజనులలో సిగ్గుపర్చకు తండ్రి అని ఎంతో ఏడ్చాను. నా యేసయ్య అన్నింటిలో నేనున్నాను అంటూ ధైర్యం, ఆనందం ఇచ్చాడు.

పాప హాస్పిటల్‌ల్లో ఉండగా హైదరాబాద్‌లో ఒక మీటింగ్‌కి వెళ్ళాను. ఒక పాస్టరుగారు చెప్పారు ప్రసంగంలో, "ఎందరో చర్చిలో సాక్ష్యాలు చెప్తారు గాని గుర్చుంచుకోరు ఇక అంతే! జీవితకాలం గుర్తుంచుకుని ఇతరులకి చెప్పాలి. ఒక బుక్‌లో రాయాలి" అప్పటి నుండి నాకు జరిగిన ప్రతి సాక్ష్యాన్నీ రాస్తూ డైరీలో సంవత్సరానికి 40,45 జరిగిన మేలులు రాస్తూ ఉన్నాను. ప్రతి చిన్న విషయము.

వారానికి రోజు చొప్పున కొందరు పాస్టర్లు ఉదయం కాలంలో ప్రసంగాలు చెప్పుండేవారు. అయ్యో! సజీవమైన, యదార్ధమైన దేవుని వాక్యం డైలీ టీ.వి.లో వస్తే ఎంత బాగుండును అని ప్రార్ధించేదాన్ని. దేవుని నామానికి స్తోత్రములు. ప్రతీ ఛానల్స్‌లోనూ వివిధ భాషల్లో ఎన్నో మినిస్ట్రీస్ – సువార్తను ఇరవై నాలుగు గంటలు అంది స్తున్నారు. ఈ దీవెన నాకెంతో సంతృప్తిని కలిగించింది.

2008 – మే – 21న ఒక మధ్యాహ్న భోజన సమయంలో పులమారి, దగ్గు వచ్చి, ఉక్కిరిబిక్కిరి అయ్యాను. మా వాళ్ళందరూ కంగారు పడినారు. యేసురక్తం అని అనలేకపోయాను. ఊపిరి ఆగిపోయేలా అయి గొంతులో రీసౌండు వచ్చేసింది. నాకు సడన్‌డెత్‌గాని వచ్చిందేమో అని కలవరపడి, ప్రభువుని మనసులోనే తలంచాను. కాసేపటిలో హాయిగా రిలీఫ్ కలిగింది. హల్లెలూయ యేసయ్య అసాధారణ శక్తిమంతుడు.

2001 జనవరి 17న మావారు తునిలో డ్యూటీ అయ్యాక, కాకినాడ వచ్చి, సైకిల్ పై వస్తూ మెడికల్ షాపుకెళ్ళి వస్తుండగా ఒకరు స్కూటర్‌తో గుద్దాడంట. సైకిల్ మీద ఉన్న మా వారు వెల్లికిలా పడిపోయారంట. కాకినాడ పెద్ద మసీద్ సెంటర్ రోడ్‌పైన అటుగా వస్తున్న ఆర్.టీ.సి. బస్ – సడన్ బ్రేక్‌వేసారట (యేసుప్రభువే ఆ బ్రేక్‌లు ఆపారు) లేదా! రక్తమయంలో అల్లకల్లోలం అయి ఆన్ ద స్పాటులోనే చనిపోయి ఉండేవారు. సరిగ్గా ఆ సమయంలో నా కుమార్తె, నేను చర్చిలో గొలుసు ప్రార్ధనలో పాల్గొని, ప్రార్ధనలో ఉన్నాము.

ఆయన అలా పడిపోగానే ఇద్దరు కుర్రాళ్ళు వెంటనే లేవనెత్తారట. ఆ యాక్సిడెంటులో ఏ అవయవమూ విరగలేదు. ఏ నష్టం శరీరానికి కలగలేదు. హల్లేలూయా! తీరా ఆ ఆదివారం నా సాక్ష్యం విని, ఈ ఆంటీగారి.... అంకులా? మేమే లేవనెత్తాము అని పాస్టరు గారి అబ్బాయి చెప్పారు. దేవుని కృపే కదా!

నా ముగ్గురు పిల్లలకి ఎప్పుడూ ఆటలమ్మ సోకేది. (యేసయ్యలోకి రాకముందు) చాలా నరకం, ఆచార వ్యవహా రాలు, పిచ్చి సెంటిమెంట్సు వలన చాలా బాధపడేదాన్ని. కాని, 2004లో బాబుకి హిందూ పెళ్ళి చేసాక, 2005లో (అల్లుడు, మా వారు మినహా) అందరం ఆటలమ్మ బారీన పడ్డాము. మా బాబుకైతే చాల భయంకరంగా వచ్చి, అందరూ చూడలేకపోయారు. 1987 నుండి అమ్మవారు మా గృహంలోకి రాలేదు. 2005లో మరలా వచ్చి, చాలా ఇబ్బంది పెట్టింది. మా అపరాధానికి యేసయ్య కృప తొలగి పోయిందేమో అని చాలా ఏడ్చాను. **(సశేషం)**

# గొల్లపల్లి నతానియేలు



నలభై అయిదు మైళ్ళ దూరం ఒక దినంలో నడిచి వెళ్ళి మరునాడు తిరిగి రావడం యొక్క ప్రయాస యావత్తును ఫ్రాన్సిస్ గారు గ్రహించి ఇరవై మైళ్ళ దూరమందున్న రాజమండ్రిలో కూడ క్రీస్తు భక్తులు ఉన్నారని నతానియేలు గారికి తెలియపర్చాడు. రాజమండ్రి నందు వారితో స్నేహము కల్పించుకొన్నాడు. ప్రతి ఆదివారం ఆరాధనకు రాజమండ్రికి ఇరవై మైళ్ళు నడిచి వెళ్ళేవాడు. క్రీస్తునందు విశ్వాసముంచి మూడు సంవత్సరాలు క్రమంగా గుడికి వెళ్ళాడు. చదువులేని వాడైనప్పటికి నతానియేలు ఇతర అన్యులకు ఆసక్తితో క్రీస్తుని బోధించి ఆనందించేవాడు.

శ్రీ గ్రాణింగు దొరగారి దగ్గర పనిచేయడానికి భార్యతో రాజమండ్రిలో కాపురం పెట్టాడు. 1862లో నతానియేలు, ఎలిజబెతమ్మ లూథరన్ సిద్ధాంతాల ప్రకారం బాప్తీస్మం పొందారు. శ్రీ గ్రాణింగు దొరవారు ఆ సమయానే వారికి నతానియేలు, ఎలిజబెతమ్మ అను పేర్లను ఖాయ పరచి యుండవచ్చును. గ్రాణింగ్ దొరగారు నతానియేలుకు ఒక పూట చదువు చెప్పుటకు పూనుకొన్నారు. ఈలాగున ఆరు మాసాలలో ధారళంగా బైబిలు గ్రంథం చదువ నేర్చు కున్నారు. గ్రంథ పారాయణం చేస్తూ, సిలువ ధ్యానం చేస్తూ, "ప్రభువు నాకు గొప్ప కార్యం చేశారని" దేవుని స్తుతించారు. గ్రాణింగ్ దొరగారి ప్రోత్సాహంపై రాజమండ్రి విడిచిపెట్టారు. తండ్రి గారైన బ్రహ్మాజి హిందూ మత దీక్ష గలవాడు. కావున తండ్రి యొద్దకు పోక తన అక్క అచ్చెమ్మ గ్రామం కాలేరుకు వెళ్ళడం జరిగింది.

### 3. కాలేరులో నుండుట

ఆయనకు ఒక రాత్రి దర్శనంలో "నీకు ప్రభువు నామం నిమిత్తం గొప్ప శ్రమలు కలుగును" అని వినబడింది. అలాగే గ్రామజనులు, నతానియేలు పంతులు గారిని అయిదు సంవత్సరాలు బాధించారు. సువార్త తీవ్రంగా ప్రకటిస్తున్నందున ఆలకించిన ఆడవారిని ఆక్షేపించు చున్నారు.

ఒకనాడు ఆయన టేకి గ్రామంలో సువార్తను బోధించి ప్రొద్దుపోయి వస్తుండగా ముఖ్యులగు గ్రామస్థులు కీడు చేయుటకు గూఢాలోచన చేసి ఆయనను బంధించి గవర్నమెంటు దస్తుమూటను దొంగిలించినాడనే నేర స్థాపన పై ఆ రాత్రంతా బొండలో వేసారు. బొండలో నుండగా "యేసుక్రీస్తుని గొల్వరన్న - ఏ జగతిలోను, ఎవరు లేరు వానికన్న" అనే కీర్తన రచించి పాడుకున్నారు. దావీదు కీర్తనలు 23, 110, యిర్మియా 32 అధ్యాయములను కంఠతగా వల్లించేవారు. పరిశుద్ధ గ్రంథములోని వాగ్దత్తాలను నమ్ముకున్నారు. అక్క అచ్చెమ్మ గారికి తమ్ముని గురించి చాలా శ్రమలు కలిగాయి. బొండ వేసిన రాత్రి అక్క భోజనం తెచ్చి పెట్టుటకు ఎంత ప్రాధేయపడిన సెలవు దొరకలేదు. అపోస్తలుడైన పౌలువలె రాత్రంతా నిద్రాహారాలు లేకుండా సంతోషంతో కీర్తనలు పాడుతూ బోధించారు. నడుము సులుపు, కాళ్ళ నరములు పీకుడుతో పాటు నడుము కొయ్య బారింది. మరునాడు ఉదయాన్నే బకీరు వ్రాయించి గ్రామ భటులతో దినం రామచంద్రపురం తాలూకా తహశీలుదారు గారి దగ్గరకు విచారణకై రామచంద్రపురంకు పంపారు.

సువార్త చెప్పకపోతే నాకు శ్రమ అని నమ్ముకొని ఈయన గొప్ప స్వరంతో కీర్తనలు పాడి క్రీస్తును ప్రకటించుట కారంభించారు. కోర్టుకు వచ్చిన వారంతా ఈయన బోధ వినుటకు చుట్టూ మూగారు. తహశీల్దారు గారు ఈ బోధ కాకర్షింపబడ్డారు. ఇదేమిటని ప్రశ్నించారు. గవర్నమెంటు దస్తుమూటను దొంగిలించిన వాడుగా పంపబడినవాడు క్రీస్తును ప్రకటించుచున్నాడన్నారు. ఆయన నతానియేలు గారి వాగ్ధాటికి, మతాసక్తికి, పట్టుదలకు, ధైర్యానికి మిక్కిలి ఆశ్చర్యపడి కేసు విచారణ చేసి ఈ మనుష్యుడు గవర్నమెంటు వారి దస్తుమూటను దొంగిలించిన వాడుగా కనబడు చున్నాడా? అని చుట్టు ఉన్న ప్రజలను అడిగారు. వారందరూ ఏకగ్రీవంగా మతద్వేషం చేత మోపిన నేరంగాని వేరేకాదని బదులుచెప్పారు. తరువాత తహశీల్దారు గారు నతానియేలు గారిని విడిచిపెట్టారు. ఈ వార్త విని గ్రాణింగు దొరవారు వెంటనే బయలుదేరి చాలా ప్రయాణాయాసంతో కాలేరు

చేరి రెండు దినములు మకాం చేసి, ప్రభువు రాజ్యాభివృద్ధి నిమిత్తం చాలా పాట్లు పడిన నతానియేలు గారి ద్వారా తహశీల్దారు గారి తీర్పును విని ప్రభువును స్తుతించి నతానియేలు గారిని చాలా ఆదరించి ప్రయాణాయాసంతో తిరిగి రాజమండ్రి చేరారు. ఈ సంఘటన జరిగిన పిమ్మట నతానియేలు గారు బహు హెచ్చరికతో సువార్త రాత్రింబవళ్ళు ప్రకటించారు. కొందరు విశ్వసించారు. ఏదైనా ఒక పంచను ఆరాధన జరుపుకోవడానికి గ్రామస్థులు నిరాకరించారు. అందుచేత ప్రతి శనివారం 20 మైళ్ళ దూరంలో నున్న రాజమండ్రికి వెళ్ళి ఆరాధనకు హాజరగుచుండిరి, ప్రతి ఆదివారము మంచి ప్రసంగాలను వింటూ ఆ సంగతులనే ఎత్తి “పరదేశులమో ప్రియులారా” అనే కీర్తన రచించారు. అట్టి హింస కాలమందే మోషే అను మాదిగ కులస్తుడొకడు నతానియేలు గారికిని మొట్టమొదట శ్రమ పెట్టిన వారిలో ముఖ్యుడగు కాలేరులోనున్న ఒక వైశ్యునికి గొప్ప స్నేహం కలిగించారు. నతానియేలు గారు శ్రమలను భరిస్తూ పేటలో ఉండుట మంచిది కాదని తన పొలములో కొంత స్థలమును ఇవ్వడానికి సమ్మతించారు. ఇది మంచిదని నతానియేలు గారు తలంచారు. ఎందుకనగా ప్రార్ధన సభలు, జరుపడానికి చిన్నపంచనైనా సంపాదించలేక పోయానని బాధపడేవారు. కందిచేలలో రహస్యంగా ఐదారుగురు సభికులతో కూటాలు జరుపుకొనేవారు. కాబట్టి ఇట్టి బాధ నుండి నివారణ పొందడానికి ఇరవై అయిదు రూపాయలకు స్థలం కొని ఇల్లు కట్టుకున్నారు. ఏడు సంవత్సరాల వరకు ఈ పొలము లోనే కాపురముండవలసి వచ్చింది. నతానియేలు గారి సహచరులందరు బహిష్కరింపబడగా వెలివేయబడిన రెండు మూడు కుటుంబాల వారు ఈయన ఇంటిలో ఉండి ఆదరణ పొందారు.

గ్రాణింగు దొరగారు స్వదేశమునకు వెళ్ళుటచే, ఎఫ్.ఎన్.అలెగ్జాండర్ దొరగారు (ఏలూరు) రాజమండ్రి లూథరన్ మిషన్ పనిభారము కూడా వహించుటచే వాక్యా దరణ తక్కువ అయినది. అందువలన నతానియేలు గారు రాజమండ్రి వెళ్ళడం మానుకున్నారు. ఓపెన్ బాప్టిస్టులు ఈయనను తరచుగా దర్శించేవారు. లూథరన్ మిషనరీ వారి ఏడు రూపాయల సహాయము నిలిపి వేయబడింది. ఎచ్చట నుండి ఏ సహాయం గాని, జీతం గాని లేకున్నా, దేవుని పైనే ఆనుకున్నారు. చివరకు 1869 సం॥ బౌడన్ దొరగారి ఓపెన్ దొరగారి ఓపెన్ బాప్టిస్టు సంఘస్థులయ్యారు.

జీత బత్తం లేకుండా కష్టాలను ఒక దాని వెంట ఒకటి అనుభవిస్తూ రాత్రినక, పగలనక, కష్టసుఖాలనక, నిద్రాహారాలనక, గొప్ప వైరాగ్యంతో దేవుని రాజ్య సువార్తను ప్రకటిస్తున్న సంగతి హీలిస్ దొరగారు కళ్ళారా చూచి ఇంగ్లాండు దేశంలో బ్రిస్టల్ పట్టణంలోని జార్జి ముల్లర్ దొరగారికి నతానియేలు పంతులు గారి సేవను గురించి వ్రాశారు. వారు అప్పుడప్పుడు కొద్ది, గొప్ప సహాయం పంపేవారు. బౌడన్ దొరగారు శుభద్రాపురం అను గ్రామంలో ఎనభై సెంట్లు కాంపౌండు కొని ఇల్లు కట్టించి ఇచ్చారు. ఇది కాలేరుకు సమీప గ్రామం. కమ్మ వారందరి మధ్య క్రైస్తవ కుటుంబం, వీరిది మాత్రమే. “మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదుకుడి, అప్పుడవన్నియు మీకనుగ్రహింపబడును” అను దేవుని వాగ్దాన ప్రకారం దేవుడీయనకు కావలసిన సమస్తం అనగా – పొలం, ధనం, ధాన్యం, సంతానం, పశువులు, ఆరోగ్యం ఇచ్చారు. దేవుని ఎక్కువగా స్తుతించుచుండేవారు. అయితే సుఖంగా కూర్చొన కుండా ఎల్లప్పుడూ ఇతర గ్రామాలలో సువార్త పని మీద ఉంటూ పరలోక నివాసం గూర్చి పాటు పడేవారు.

### 4. సువార్త సంచారములు

నతానియేలు గారు ఒక యాత్రికునివలె నిరంతరం కాలినడక మీదనే సువార్త సంచారం చేస్తూ, తీర్ధాలకు వెళ్ళేవారు. ప్రతి తీర్థానికి హాజరౌతూ అక్కడకు వచ్చే నాస్తికుల యొక్కయు వాక్యం వినే వారిని తిడుతూ ఉంటే, వారి యొక్కయు హేళన చేసే వారి చేతలు భరించుటకు కొంచెంకూడ వెనుదీయలేదు. అవమానాలే బహుమతులుగా, నిందలే సుగంధ పూతలుగా, వెక్కిరింపులే చంద్రహారాలుగా, చేదు మాటలే శ్రేష్ఠ వస్త్రాలుగా, దెబ్బలే అభిషేక తైలంగా, పురుషోత్తమయ్య గారు చెప్పినట్లు ఎంచుకున్నారు.

**(సశేషం)**

# సువార్తలలోని యేసు కథ



దేవుడు తన బిడ్డలు నాణెం వలె చీకటిలో, దిగులులో, చింతలో, వేధనలో తనకు దూరంగా ఉండటం సహించలేడు. అందువలన తను కూడ సంతోషించడు. తప్పిపోయిన వారిని తిరిగి సంపాదించుకోవటానికి ఆయన ఎంతో శ్రమిస్తాడు.

యేసుప్రభువు పరలోకములో దేవునితో కూడ ఉండటము విడిచిపెట్టకూడని భాగ్యమని ఎంచుకోలేదు కాని, పరిసయ్యుల హేళనలు, రోజు మైళ్ళు మైళ్ళు కాలినడకన వెళుతూ, కొండలలో రహదార్లులేని చోట నడచి ఆకలిగొని, తలవాల్చుటకు స్థలమైన లేకుండా, నశించినదానిని వెదకి రక్షించాడు.

తప్పిపోయిన గొఱ్ఱె కాపరి వచ్చి రక్షించువరకు విచారములోను, దిగులలోను, అపాయములోను ఉంటుంది.

హారములో నుండి తప్పిపోయిన నాణెం మరలా అది కూర్చబడేవరకు చీకటిలోను, దుమ్ములోను ఉంటుంది. దాని యజమనురాలు దాని వెదకి పొందినప్పుడు మరలా ఆమె నొసలుమీద మెరుస్తు మనుష్యులకు కనబడుతున్నది.

ఏ కులం, ఏ దేశం, ఏ జాతి, ఏ రంగు అనే బేధము లేకుండా దేవుడు తప్పిపోయిన మనుష్యుల కొరకు వెదుకుతున్నాడు. తప్పిపోయిన గొఱ్ఱె విషయంలో ఇశ్రాయేలీయులు దేవుని వదలి కష్టాలలో, శాపంలో కూరుకొని పోయినవారు. అసలు యేసుప్రభువును ఎరుగనివారు కూడ నిత్యం సాతాను బంధకాలలో ఉండి నిజదేవునికై పరితపించే వారిని దేవుడు సమానముగా ప్రేమిస్తున్నాడు. వీరిరువురు దూరములో అరణ్యములో ఉన్నారు. కాని, తప్పిపోయిన నాణెం – ఇంటిలోనే ఉండి తప్పిపోయింది. అదే విధంగా ఇంటిలో భార్య కాని, భర్త కాని, తల్లులు కాని దేవునిలో నుండి దూరమైనందున ఇంటికి దేవునికి కూడ అవమానం కలిగిస్తున్నాము. వారి కొరకు వాక్య వెలుగును కుమ్మరించి, ప్రార్థిస్తే తప్పక దొరుకుతారు.

క్రైస్తవుడయినా, అన్యుడయినా, దగ్గరలోవారు కానీ, దూరములోవారు కాని అందరిని దేవుడు సమానంగా ప్రేమిస్తున్నాడు. తప్పిపోయిన వారందరు పరలోకములో దేవదూతలకు సంతోషం కలిగించాలంటే మన ప్రార్థన అవసరం.

వేషదారులైన క్రైస్తవుల కొరకును, ఇంటివారి కొరకైన ఉపమానముల కథ ప్రభువు. తన ఉపమానములన్నిటిలో గొప్పది – అందరు ప్రేమించే ఉపమానము తప్పిపోయిన కుమారుని కథ అయివున్నది.

దేవుడు – మానవులను తన పోలికలో చేసాడంటే అతను సర్వ స్వతంత్రం కలిగి, ఈ సృష్టికే రాజుగా దేవుడు నిర్మించాడు. అది దేవుని ప్రేమ.

ఈ కథలో తండ్రి చిన్నకుమారుని, పెద్ద కుమారుని సమానముగా ప్రేమించాడు. అయితే కుమారులిద్దరు వివిధ రీతులలో ఆ ప్రేమను స్వీకరించారు. చిన్న కుమారుడు – తండ్రి ఇచ్చే సంతోషముకంటే బయట ఎక్కువ సంతోషం పొందగలను అనుకున్నాడు. హవ్వ, దేవుని ప్రేమకంటే గొప్ప భాగ్యము సర్పము చెప్పినట్లు దేవతల వలె ఉంటే బాగుంటాననుకున్నట్లు – నేను నీ దగ్గరకంటే, బయటకు వెళ్తే బాగుంటాను అని చిన్నకుమారుడు తండ్రిని అడిగాడు.

తండ్రి హృదయం నిండ దుఃఖమున్నది. తన దగ్గర నుండి వెళ్ళిపోతే ఏమవుతాడో తండ్రికి తెలుసు. తండ్రి ఇచ్చిన సొమ్ముతో తండ్రి వద్దనుండి బయటకు వచ్చిన వారందరు తండ్రి ఇచ్చిన సొమ్ముతోనే ఎలా నాశనమయి, వ్యాధులలోను, టెన్షన్‌లోను, దుఃఖములోను ఉన్నారో తెలుసు.

తండ్రి ప్రతిరోజు ఏ రోజు కారోజు ఖర్చులకు ఇస్తున్న డబ్బులు తన కోరికలు తీర్చలేనివని – నేటి కాల పరిస్థితులు తండ్రికి తెలియవని అనుకొనే కుమారునికి తండ్రి ఎన్నో చెప్పియుండవచ్చును. చిన్నవాడు వ్యాపారం చేసి పైకి

రావాలను కోవటం తప్పులేదు కాని తండ్రి ఆశీర్వాదము లేకుండా పైకి రాలేదన్న సత్యం తెలియదు.

డబ్బు తండ్రి ఇచ్చిన ఆస్థియినా – లేక తన తెలివి తేటలతో యదార్ధముగా సంపాదించినదేదైనా డబ్బు మనిషి జీవితాలని నాశనం చేస్తుంది. అందుకే దానిని 'అన్యాయం చేసే సిరి' అన్నాడు ప్రభువు. దేవుని చందా డబ్బులు అయినా అన్యాయపు సిరి అవుతుంది.

అమెరికా సొమ్ము అయితే మరి ముఖ్యంగా అన్యాయపు సిరి. దానిని తప్పించుకొనిన వాడే ఈ జీవితంలో ఉండి కూడ పరలోకములో ప్రవేశించి నెమ్మది జీవితం (యేసుతో) తండ్రితో జీవించగలడు. (డబ్బు) రూపాయి బిళ్ళ బల్ల పరుపుగా ఉంటుంది. ఒకదాని మీద ఒకటి పేర్చి దాచిపెట్టవచ్చును - కొంత ఎత్తువరకు. తర్వాత అదే పడిపోతుంది. ఎంత జాగ్రత్తగా పేర్చినా, అప్పుడు దాని ఆకారం గుండ్రని అకారం. ఎంత స్పీడుగా దొర్లి పోతుందో! అలా పోయేవాటిలో ఒకటో రెండు మనం పట్టుకోగలం. మిగిలినవి దక్కవు, మనకు సిగ్గు.

చిన్నవాడి దగ్గర పారిపోయింది. అలా పోవటం తిరిగి రాగలిగాడు. అలా రావటానికి ఆస్కారము ఆ డబ్బే చూపించింది.

తండ్రి ప్రేమను - ఆయన దగ్గర నుండి కాని మనం ఎలా సంపాదించుకొనిన డబ్బుకే కాని ఎటువంటి పోలికలు లేవు.

తండ్రి (దేవుని) ప్రేమ శాశ్వితమైనది. తండ్రి ఉంటే, తండ్రి దగ్గర ఉంటే అన్ని ఉన్నటే, ఆయన ఇంటిలో అన్ని ఉన్నవి. ఆరోగ్యం ఉంది. నెమ్మది ఉంది. మన ముఖానికి కావలసిన వర్చస్సు కూడా తండ్రి దగ్గర ఉంటేనే యదార్ధముగా ప్రభువుతో ఉన్న వారి మొఖం చూసినప్పుడు మన హృదయం నెమ్మది పొందుతుంది.

ఇది యదార్ధము.

**(సశేషం)**

# నడచి వచ్చింది క్రిస్మసమ్మ

**సహజకవి, డా.ఎన్. జయకుమార్‌రావు**

ఉండవయ్యా వయస్యా
ఒక క్షణం ఉండు
బురదలో కూరుకుపోయిన కాలు
బైటికి రావడం లేదు చూడు
కాస్త ఛేసాయమందించు
చూస్తూ నిలబడతావేం?

హమ్మయ్య, బ్రతికి బైటపడ్డా
వృద్ధ సంవత్సరం వెళ్ళిపోయింది
పసి వత్సరం పల్లవించింది.

పండుటాకుల తరం పవన ధాటికి పోయి
క్రొత్త చివురులు వేసి కోకిలమ్మలు కూసి
నూతనంగా యిలకు చేతనం వచ్చింది
నవ వసంతోదయం నాట్యాలు చేసింది.

రెండువేలపది గాంధీ జయంతి నాడు
కొత్త ఉద్యమానికి రూపుదిద్దిన నేను
పాత క్రైస్తవ పరిభాష మార్చి
కొత్త పదాలను ఏర్చికూర్చి
క్రైస్తవేతరులకు
సౌవార్తిక సౌరభాలు
గుప్పించి ఒప్పించి
ప్రభువులోకి తెచ్చి
క్రొత్త జన్మంలోకి నడిపించినప్పుడు గాని
నవ వర్షోదయం
నవ నవలాడదు.

ఈ సందేశ మందినవారికి
అందని వారికీ అందరికి
రెండువేల పదకొండు
నిండు దీవెనలిచ్చి
పచ్చిక బయళ్ళ
ప్రక్క పరుండజేయుగాక!